www.prajadarbar.net

31 YEARS ANNIVERSARY

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 324 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Saturday, March,7, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## తెలంగాణా సహా 22 రాష్ట్రాల్లో 'సర్'

### - నోటిఫికేషన్ జారీ చేసిన ఈసీ

హైదరాబాద్,మార్చి,6: తెలంగాణాలో "స్పెషల్ఇంటెన్సివ్‌రివిజన్" 'సర్'కు రంగంసిద్ధమైంది. ఈ మేరకు సీఈసీ నోటిఫికేషన్ జారీచేసింది. నకిలీ ఓటర్ల ను తొలగించి, ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసేందుకు ఉద్దేశంలో 'సర్' తీసుకొచ్చింది కేంద్ర ఎన్నికల సంఘం. దీనిలో భాగంగా తెలంగాణతో సహా 22 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌కు నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సంబంధించి సన్నాహకాలను, శిక్షణా కార్యక్రమాలను కూడా ఇప్పటికే చేపట్టింది.

## అందుకే మాదిగల వైపు నిలబడ్డా: సీఎం రేవంత్



హైదరాబాద్,మార్చి,6: చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోందని,ఈ అంశాన్ని 20 ఏళ్ల నుంచి గమనిస్తున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహిస్తున్న ధన్యవాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడు తూ..'మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం. వర్గీకరణ అంశంలో మాదిగవైపు న్యాయం ఉంది. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మాదిగల వైపే నిలబడ్డాను. తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల భాగస్వాములు కావాలి. ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. 2023 లో మా దగ్గర అధికార యంత్రాంగం, అక్రమ సంపాదన లేదు.. చాలాకాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోంది. పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి. ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు. ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు,తర్జనభర్జనలు జరిగాయి. 20ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను. మీరు కొట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చాను. క్రిష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచాను.

## యూపీఎస్సీ టాపర్ రాజస్థాన్ డాక్టర్



- యూపీఎస్‌సీ 2025 సివిల్స్ ఫలితాలు విడుదల
- యూపీఎస్సీ మొదటి ర్యాంకు సాధించిన రాజస్థాన్ యువకుడు అనుజ్ అగ్నిహోత్రి
- రెండో స్థానంలో రాజేశ్వరి.. మూడో స్థానంలో ఆకాంక్ష్ ధుల్
- మొత్తం 958 మంది అభ్యర్థులను ఎంపిక చేసిన కమిషన్
- టాప్-20లో నిలిచిన విజేతల పూర్తి వివరాలు

న్యూఢిల్లీ,మార్చి,6: దేశంలో అత్యున్నత సర్వీసుల కోసం లక్షలాది మంది ఆశగా ఎదురుచూస్తున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2025 తుది ఫలితాలు ఎట్టకేలకు విడుదలయ్యాయి. ప్రకటించిన ఫలితాల్లో రాజస్థాన్‌కు చెందిన అనుజ్ అగ్నిహోత్రి ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి టాపర్‌గా నిలిచారు. రెండో స్థానంలో రాజేశ్వరి సువే, మూడో స్థానంలో ఆకాంక్ష్ ధుల్ విజయకేతనం ఎగురవేశారు. ఈ ఏడాది మొత్తం 958 మంది అభ్యర్థులను యూపీఎస్‌సీ వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసింది.

**టాప్-20 ర్యాంకర్ల జాబితా:** యూపీఎస్‌సీ అధికారికంగా వెల్లడించిన జాబితా ప్రకారం, మొదటి 20 ర్యాంకులు సాధించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి..

*1. అనుజ్ అగ్నిహోత్రి - 2. రాజేశ్వరి సువే - 3. ఆకాంక్ష్ ధుల్ - 4. రాఘవ్ జుంజున్వాలా - 5. ఇషాన్ భట్నాగర్ - 6. జిన్నియా అరోరా - 7. ఎ.ఆర్. రాజా మొహైదీన్ - 8. పక్షల్ - 9. అస్థా జైన్ - 10. ఉజ్జ్వల్ ప్రియాంక్ - 11. యశస్వి రాజ్ వర్ధన్ - 12. అక్షిత్ భర్ద్వాజ్ - 13. ఆన్యా శర్మ - 14. సురభి యాదవ్ - 15. సిమ్రన్‌దీప్ కౌర్ - 16. మోనికా శ్రీవాస్తవ - 17. చిత్వాన్ జైన్ - 18. శ్రుతి ఆర్ (కేరళ) - 19. నిషార్ దిషాంత్ అమృత్‌లాల్ - 20. రవి రాజ్*

**పరీక్షల ప్రక్రియ మరియు ఎంపిక**

ఈసారి సివిల్స్ ఎంపిక ప్రక్రియ అత్యంత వేగంగా జరిగింది. 2025 మే 25న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా, ఆగస్టు 22 నుంచి 31వరకు మెయిన్స్ జరిగాయి.

## కలరి మార్షల్ ఆర్ట్ ను ప్రయత్నించిన రాహుల్

### ఇడుక్కి మరియన్ కాలేజీలో రాహుల్ గాంధీ సందడి



ఇడుక్కి,మార్చి,6: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేరళ పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఇడుక్కి జిల్లాలోని మరియన్ కాలేజీ (కుట్టిక్కనం క్యాంపస్) విద్యార్థులతో ఆయన ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా కేరళ అత్యంత ప్రాచీన యుద్ధ విద్య అయిన 'కలరిపయట్టు' (కలరి) విన్యాసాలను విద్యార్థులతో కలిసి ప్రయత్నించి అందరినీ ఆకట్టుకున్నారు. కాలేజీ విద్యార్థులతో రాహుల్ ముచ్చటిస్తుండగా, కలరి విద్యను ప్రయత్నించమని ఒక విద్యార్థి కోరారు. దీనికి రాహుల్ వెంటనే అంగీకరించి, విద్యార్థులతో కలిసి కొన్ని ప్రాథమిక కలరి కదలికలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవు తోంది. ఈ సందర్భంగా రాహుల్ గాం ధీ మాట్లాడుతూ.. కలరిపయట్టు ప్రపం చంలోనే అత్యంత పురాతనమైన మార్శ ల్ ఆర్ట్‌అని, ఇది అన్ని యుద్ధ విద్యలకు 'తల్లి' వంటిదని అభివర్ణించారు. కేరళ సంప్రదాయాల్లో అపారమైన బలం,క్రమశిక్షణ, గ్రేస్ ఉన్నాయని ఆయన కొనియాడారు. కలరి అనేది శారీరక దృఢత్వం, ఫ్లెక్సిబిలిటీ, ఆత్మరక్షణల సమాహారమని పేర్కొన్నారు.

## అంబర్ పేట ఫ్లైఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు

### - సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న కిషన్ రెడ్డి
### - రేవంత్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరిన కేంద్ర మంత్రి



హైదరాబాద్,మార్చి,6: అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలనికోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. గత ఏడాది మే నెలలోనే ఈ ఫ్లై ఓవర్‌ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించినప్పటికీ, కింద సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని . కిషన్ రెడ్డి తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయినా, భూసేకరణలో జాప్యం కారణంగా సర్వీస్ రోడ్డు పనులు నిలిచిపోయాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించి రూ. 2.54 కోట్ల పరిహారం ప్రభుత్వం చెల్లించినప్పటికీ, కొన్ని శక్తులు అడ్డుతగులుతున్నాయని తెలిపారు.

## సివిల్స్ విజేతలకు సీఎం రేవంత్ అభినందనలు



హైదరాబాద్,మార్చి,6: సివిల్ సర్వీసెస్ 2025 ఫైనల్ ఫలితాల్లో విజయం సాధించిన తెలంగాణ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం నుంచి 20 మంది సివిల్స్ పరీక్షల్లో విజయం సాధించగా వారందరినీ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. యుపీఎస్సీ నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మకమైన యూపీఎస్సీలో పేద కుటుంబీకులు ఉంటారని గుర్తించిన ప్రభుత్వం వారికి అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయహస్తం పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా మెయిన్స్ రాసే విద్యార్థులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తోంది. అయితే గతేడాది సివిల్స్ అభయహస్తం కింద సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన 202 మంది అభ్యర్థులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. వారిలో 51 మంది ఇంటర్వ్యూకు సెలెక్ట్ అయ్యారు. వారందరికీ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నగదుని అందజేసింది.

## బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కేసీఆర్‌కు ఆహ్వానం



హైదరాబాద్,మార్చి,6: బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నాచారం గుట్ట శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ప్రతినిధులు కలిశారు. ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాల కు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ఆహ్వాన పత్రికను,స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భగా ఆలయ అర్చకులు కేసీఆర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ , ఈవో రంగాచారి , అర్చకులు పాల్గొన్నారు...

## ఇరాన్‌తో యుద్ధం..

### రోజుకు రూ.8,000 కోట్లు ఖర్చు చేస్తున్న అమెరికా..!





న్యూఢిల్లీ,మార్చి,6: ఏ రెండు దేశాల మధ్య యుద్ధమైనా.. ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా ఇరువైపులా భారీ నష్టం ఉంటుంది. అందులోనూ యుద్ధం కోసం భారీగా నిధులు ఖర్చు చేయాలి. యుద్ధాల కారణంగా కొన్ని దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి కూడా. ఇప్పుడు ఇదంతా ఎందుకూ అంటే ప్రస్తుతం జరుగుతున్న ఇరాన్ యుద్ధం కోసం అమెరికా భారీగా ఖర్చు పెడుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి సంబంధించి అధికారిక సమాచారం బయటకు రాదు. కానీ, అమెరికాలోని వాషింగ్టన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐఎస్) అనే సంస్థ నివేదిక ప్రకారం అమెరికరా ఈ యుద్ధం కోసం భారీగా ఖర్చు చేస్తోంది. శుక్రవారం నాటికి ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమై వారం రోజులు అవుతోంది. ఇన్ని రోజులు యుద్ధంపై చేసిన ఖర్చుపై అంచనాల్ని ఈ నివేదిక వెల్లడించింది. యుద్ధం మొదలైన మొదటి 100 గంటల్లోనే అమెరికా 3.7 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అలాగే ఈ వారం రోజులపాటు సగటున రోజుకు 900 మిలియన్ డాలర్లు ఖర్చైంది. అంటే మన కరెన్సీలో రోజుకు రూ.8,300 కోట్ల వరకు ఖర్చువుతోంది. ఇప్పటికే వాడిన ఆయుధాల స్థానంలో కొత్తవి రూపొందించేందుకు భారీగా ఖర్చవుతుంది. అదనంగా 3.1 బిలియన్ డాలర్లు అవసరం. రోజుకు 758 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాల్ని యుద్ధంలో వినియోగిస్తున్నారు. ఫైటర్ విమానాల కోసం కూడా భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది.

## బేగంపేటలోని వాతావరణ కేంద్రానికి బాంబు బెదిరింపు




హైదరాబాద్,మార్చి,6: నగరంలో ఫేక్ బాంబ్ బెదిరింపులు రావడం ఇటీవల కాలంలో ఎక్కువైంది. శంషాబాద్ విమానాశ్రయం, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు బాంబు బెదిరింపు ఘటన మరవక ముందే తాజాగా.. హైదరాబాద్‌లోని బేగంపేట లో బాం బు బెదిరింపు కలకలం రేపింది. ఉదయం 6 గంట లకు అగంతకులు వాతావరణ శాఖకు మెయిల్ ద్వారా బాంబు ఉందంటూ సందేశం పాంపారు. ఉదయం 9:30కు మెయిల్ చూసుకుకున్న వాతావరణ కేంద్రం పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే కార్యాలయంలో తనిఖీ లు చేపట్టారు.

# పల్లె ముంగిటకే 'స్పెషలిస్ట్' వైద్యం..!

## నేరడిగొండలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం..





ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి6: గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణులైన వైద్యులతో కూడిన మెరుగైన చికిత్సను వారి ఇంటి ముంగిటకే చేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఎజ)లో ఏర్పాటు చేసిన 'స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గతంలో స్పెషలిస్ట్ వైద్యం కావాలంటే గ్రామీణులు పట్టణాలకు పరుగులు తీయాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం రిమ్స్ (=×మీా) నుంచి ఆరుగురు నిపుణులైన వైద్యులను నేరుగా పల్లెలకే పంపిస్తోందని పేర్కొన్నారు. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్, క్యాన్సర్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఇక్కడ ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన బాధితులకు రిమ్స్‌లో మెరుగైన చికిత్స అందేలా ఏర్పాట్లు చేస్తామని, ఇటువంటి శిబిరాలను ప్రతి నెలా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించి ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వైద్య సేవల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహించేది లేదని మంత్రి జూపల్లి హెచ్చరించారు. "ప్రతి విభాగం అధిపతి (ఎూణ) ఉదయం రాగానే బయోమెట్రిక్ వేయడంతో పాటు, వాట్సాప్ ద్వారా తమ హాజరు రిపోర్ట్ చేయాలన్నారు. సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. అలాగే బోథ్, ఇంద్రవెల్లి ప్రాంతాల్లో త్వరలోనే డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. అనంతరం "ఆరోగ్యమే మహాభాగ్యం" అని పేర్కొంటూ.. ప్రజలు జొన్న రొట్టెలు, పప్పు వంటి పోషకాహారం తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని, డయాలసిస్ సెంటర్ల ఏర్పాటును వేగవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. మండలాల వారీగా ముందస్తు ప్రణాళికతో ఈ క్యాంపులను నిర్వహిస్తున్నామని, ప్రతి రోగి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేసి ఫాలోఅప్ చేస్తున్నామని వివరించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే టీబి బాధితులకు కిట్లను అందజేశారు. కార్యక్రమానికి ముందు మంత్రికి కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సర్పంచ్ ఏలేటి నీలిమ, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాథోడ్ నరేందర్, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం ..!

## మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### భూక్య రాజేశ్వరి తిరుపతి నాయక్, సర్పంచ్ వంగరామయ్యపల్లి

### -పారిశుధ్యం పై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించిన గ్రామపంచాయతీ సిబ్బంది

హుస్నాబాద్ మార్చి 6 ప్రజాదర్బార్‌హుస్నాబాద్ మండలంలోని వంగరామయ్యపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం పై గ్రామ ప్రజలకు గ్రామపంచాయతీ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ భూక్య రాజేశ్వరి తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ చెత్త చెదారాన్ని సేకరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అందుకు గ్రామస్తుల సహకా రం చాలా అవసరం అని అన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని కోరారు. హుస్నాబాద్ మండలంలోని ఆదర్శ గ్రామపంచాయతీగా వంగరారయపల్లెలను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని ఆమె గ్రామస్తులను కోరారు. అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఇందిరమ్మ



ఇండ్లను త్వరగా పూర్తిచేసి అధికారులకు సహకరించాలని ఆమె లబ్ధిదారు లకు విజ్ఞప్తి చేశారు. గ్రామ కార్యదర్శి శారద, ఉపసర్పంచ్ దుండగుల రాజు, వార్డ్ నెంబర్లు లావుడ్య రవీందర్, బోడ రమేష్ గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



జగిత్యాల ప్రతినిధి మార్చి 06 (ప్రజా దర్బార్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన 99 రోజుల-చాషిఙశీఅ జాశ్రీఖఅ లో భాగంగా శుక్రవారం రోజున "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" ప్రారంభోత్సవ కార్యక్రమం గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ మైలారపు లింబాద్రి అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం గౌరవ చైర్ పర్సన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పారిశుధ్యం, తడి, పొడి చెత్త గురించి రోజు వారి కార్యక్రమాల గూర్చి వివరిస్తూ, ఇట్టి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజులపాటు వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టబడునని కావున ఇట్టి కార్యక్రమానికి నూతనంగా ఎన్నుకోబడిన గౌరవ కౌన్సిల్ సభ్యులు, యువకులు పట్టణ ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు గౌరవ చైర్ పర్సన్ శ్రీ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ శ్రీ ఓంకారి నవీన్ , మున్సిపల్ కమిషనర్ శ్రీమతి హెచ్.ఎం. స్పందన , గౌరవ కౌన్సిల్ సభ్యులు, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# కేరూర్‌లో సంప్రదాయానికి కొనసాగింపు -- పెళ్లి కూతురికి పుస్తె-మెట్టెలు అందజేసిన సర్పంచ్ సాయి కార్తీక్ గౌడ్

వట్‌పల్లి, మార్చి 6 (ప్రజా దర్బార్):వట్‌పల్లి మండలంలోని కేరూర్ గ్రామంలో ప్రతి ఆడ కూతురి పెళ్లికి పుస్తె–మెట్టెలు అందించే సుదీర్ఘ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గ్రామ సర్పంచ్ పెద్దపట్ల సాయి కార్తీక్ గౌడ్ మరోసారి తన సహకారాన్ని అందించారు. ఇటీవల కేరూర్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ఆయన ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గ్రామానికి చెందిన సొంగ మంజుల – – శ్రీనివాస్ దంపతుల కుమార్తె జ్యోతి (కల్పన) వివాహానికి పుస్తె-మెట్టెలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయి కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఆడబిడ్డను తమ కుటుంబ సభ్యురాలిగా భావిస్తూ, వారి పెళ్లిళ్లకు గ్రామం తరఫున సహాయం అందించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సంప్రదాయం గ్రామ ఐక్యతను, పరస్పర సహకారాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేరూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్రిష్ణ గౌడ్, ఉపసర్పంచ్ రాములు, వార్డ్ సభ్యులు శిరీష



చెన్న గౌడ్, బర్ల మంజుల అడివయ్య, తలారి లక్ష్మి, చినెల్లి పాపయ్య, కవిత, కాదులూరి మల్లేశం, బర్గ అడివయ్య, చాకలి మల్లేశం, చాకలి కుమార్, బూరేగల్ల ప్రభాకర్, వడ్ల మల్లేశం, సొంగ యాదయ్య, ఆటగొని లింగం, ఎల్లయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు

# ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లవి అవగాహన లేని మాటలు

## - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్

ములుగు, మార్చి 06(ప్రజాదర్బార్):ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని మాట్లాడుతూ తేదీ 06-03-2026 నాడు ములుగు లోని కొందరు ప్రతిపక్ష పార్టీలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు అవగాహన లేని మాటలు మాట్లాడడం జరిగిందన్నారు. ములుగు మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర మంత్రి సీతక్క సహకారంతో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో 15 కోట్ల రూపాయలతో టెండర్లు వేయడానికి పిలుపునిచ్చినప్పుడు 2026 ఫిబ్రవరి నెలలో మొదటి వారం వరకు ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు గానీ కౌన్సిలర్లు గాని లేరని అప్పటికే అధికారులు టెండర్లను పిలవడం జరిగిందన్నారు. అయితే ఇటీవలే గెలుపొందిన ప్రతిపక్ష పార్టీలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు అవగాహన లేని మాటలు మాట్లాడుతూ ప్రజల్లో చులకన అవుతున్నారన్నారు.గతంలో జరిగిన టెండర్ల ప్రక్రియను రద్దుచేసి మళ్ళీ కొత్త టెండర్లు వేయాలని ప్రతిపక్ష కౌన్సిలర్ల అనుమతి కావాలని కలెక్టర్ ను కోరడం వారి అవివేకాన్ని నిరూపిస్తుందని ఎద్దేవ చేశారు మున్సిపాలిటీ ఎన్నికల కంటే ముందు మొదలైన టెండర్లకు ఇటీవలే గెలుపొందిన కౌన్సిలర్లకు వాటి మీద ఎలాంటి సంబంధం లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. మీద ఎంతో నమ్మకంతో గెలిపిస్తే ఎలాంటి పరిజ్ఞానం,అవగాహన లేని మాటలు మాట్లాడుతూ ప్రజల్లో



చిల్లర కాకుండా చూసుకోవాలని సూచించా రు.ములుగు అభివృద్ధి కోసం మంత్రి సీతక్క చేస్తున్న సహకారానికి మద్దతు ఇవ్వకుండా తప్పుడు మాటలు మాట్లాడుతూ చిల్లర కాకుండా ఉండాలని అన్నారు.ములుగు మున్సిపాలిటీ పరిధిలోనీ పనులకు నిధులు వచ్చినప్పుడు మున్సిపాలిటీ పరిధిలోనీ పనులు జరుగుతాయి తప్ప వేరే మండలాల్లో జరుగవని అన్నారు.ఇప్పటికైనా అవగాహన లేని వారు అనవసరంగా చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రజల్లో తప్పుడు సంకేతాలు ఇవ్వకుండా మర్యాదను కాపాడుకోవాలని హెచ్చరించా రు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు,మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీకి కార్యాచరణ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి 06(ప్రజాదర్బార్): జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాలో ఉన్న మహిళలందరికీ హెల్త్ ప్రొఫైల్ తయారు చేసే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 99 రోజుల కార్యక్రమం అమలు పై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,99 రోజుల కార్యాచరణ లో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి క్రింద ఉన్న లక్షా 20 వేల మహిళల హెల్త్ చెకప్ చేస్తూ వారికి డిజిటల్ హెల్త్ కార్డులు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు.మార్చి 6 నుంచి మార్చి15 వరకు గ్రామంలో పారిశుధ్యం నిర్వహణ ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, ప్రభుత్వ కార్యాలయాలు చాలా రోజులుగా పెండింగ్ ఉన్న ఫైల్స్ చేసేందుకు కూడా చర్యలు చేపట్టామని అన్నారు.ప్రజలు భాగస్వామ్యం ఐతే 99 రోజుల కార్యక్రమం విజయవంతం అవుతుందని,మన కార్యక్రమంగా భావించి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,మన ఆరోగ్యం బాగుంటే ఎలాగైనా బ్రతుకవచ్చని



అన్నారు.దేశ వ్యాప్తంగా కల్తీ ఆహారపు వాడకం వల్ల క్యాన్సర్ వ్యాప్తి పెరుగుతుందన్నారు. నూనె వాడకం తగ్గించాలని లేకపోతే గుండెలో హోల్ పడే అవకాశం కూడా ఉంటుందని అన్నారు.మన సమస్య తీవ్రం అయ్యే వరకు వేచి చూడవద్దని,మొదటి దశలో కేన్సర్ గుర్తిస్తే మెరుగైన చికిత్స వల్ల త్వరగా మనం ఆరోగ్యవంతులం కావచ్చని అన్నారు.వైద్య క్యాంపు లో బీపి,షుగర్ గుర్తింపు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని,షుగర్ తో సర్వ రోగాలు వస్తాయని,దీనిని మంచి ఆహారపు అలవాట్లతో నియంత్రణలో పెట్టాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవపూర్ సర్పంచ్ వెంకటేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ గా ఓంకారి నవీన్ బాధ్యతల స్వీకరణ






జగిత్యాల ప్రతినిధి మార్చి 06 (ప్రజాదర్బార్) జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ గా ఓంకారి నవీన్ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదమంత్రోత్సవాల మధ్య మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబద్రి వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మెట్ పల్లి మున్సిపాలిటీని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. పట్టణంలో పారిశుధ్యం, డ్రైనేజీ, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని అదేవిధంగా మెట్ పల్లి మున్సిపాలిటీని ముఖ్యమంత్రి సహకారంతో సుందరీ కరణంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు.

# మద్దూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన డి సరస్వతి జనార్ధన్

నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ మార్చి 6 (ప్రజా దర్బార్) మద్దూరు: మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా డి సరస్వతి జనార్ధన్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు అలాగే వైస్ చైర్మన్ గా, ఓదురోల్ల, భాగ్యలక్ష్మి శంకర్ రెడ్డి, శుక్రవారం, మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు అలాగే, చైర్మన్ డి సరస్వతి జనార్ధన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ ప్రజలు నన్ను చైర్మెన్ గా ఎన్నో ఉన్నందుకు అందరికీ నా యొక్క కృతజ్ఞతలు, మున్సిపాలిటీ ప్రజల కోసం అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో, మంచినీటి సమస్య, డ్రైనేజ్ సమస్య, వీధి దీపాలు, సిసి రోడ్డులో, మరియు ప్రజలకు ఎలాంటి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమలు చేయిస్తానని అన్నారు, 15 మంది వార్డు కౌన్సిలర్ లో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు కార్యక్రమంలో. కోస్గి మార్కెట్ చైర్మన్, ముద్ది బీములు మున్సిపల్ చైర్మన్ డి సరస్వతి జనార్ధన్ వైస్ చైర్మన్. ఓదురోల్ల, భాగ్యలక్ష్మి శంకర్ రెడ్డి, కౌన్సిలర్ లో జీడి మౌనిక ప్రకాష్, సంజీవులు, ఎండి మహమూద్, కే దినేష్, ఎం ఎన్, నరసింహ, జె గోపాల్, ఎండి మౌలానా, సంగీత




శివకుమార్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్, గుళ్ళ నరసింహ, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి సంజీవ్ కుమార్, కే రమేష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎన్ చందు, గణప రవి, ఎండి రియాజ్, పల్లె గడ్డ వెంకట్ రాములు, జీడి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ కూలీల

# హక్కుల కోసం పోరాడుదాం

### .. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.




కారేపల్లి ప్రజాదర్బార్ మా ర్చ్ 6 దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధాని మోడీ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు కూచించుకు పోతుంది అని. రూపాయి విలువ రోజురోజుకు దిగజారిపోయి సంక్షోభం వైపు పరుగులు తీస్తుందని. ఆదాని అంబానీ లాంటి కుబేరులు మరింత పెరిగిపోతూ సంపన్నులుగా మారిపోతున్నారని. పేదలు మాత్రం కటిక దరిద్రంలోకి నెట్టబడుతున్నారని అర్ధాకలితో అలమటిస్తూ అన్నమో రామచంద్ర అంటూ దేహరించాల్సిన పరిస్థితి ఈ దేశ ప్రధాని వ్యవసాయ కూలీలు రైతాంగ కార్మిక వర్గం లాంటి అన్ని వర్గాలపై తన దాడిని ఎక్కిపెట్టిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం డివిజన్ ప్రధమ మహాసభ. శుక్రవారం కారేపల్లి మండలం టేకులగూడెం గ్రామంలో అమరుడు లక్ష్మీనరసు నగర్ లో కూరాకుల నరసయ్య అధ్యక్షతన జరిగింది. డివిజన్ అధ్యక్షులు కూరాకుల నరసయ్య జండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా గుమ్మడి మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అనేక చట్టాలను మార్చి కొత్తవి చేసి ప్రజలను పీడిస్తుందని. యాట రెండు కోట్ల ఉద్యోగాల మాట అటకెక్కిందని. నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఖాతాలో వేస్తామని ప్రజలను దగా చేసిన ప్రధానిగా మోడీ నిలిచారని. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని. భారతదేశం వెలుగు పోతుందని తెగ ప్రచారం చేసుకుంటున్నా భారత పాలకులు ఆకలి సూచికల్లో 127 దేశాల్లో 105వ స్థానంలో ఉన్నదని అంటే మన పరిస్థితి ఏంటో అర్థం అవుతుందని గుమ్మడి నరసయ్య అన్నారు. ఈ మహాసభలో కార్యదర్శి కే లో పాపారావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. వివిధ కారణాలతో రైతాంగ. కార్మిక పోరాటాలలో అమృతం పొందిన అమరవీరులకు సంతాపం తెలియజేశారు. మహాసభలో ఖమ్మం డివిజన్ అధ్యక్షునిగా కూరాకుల నరసయ్య. ఉపాధ్యక్షులుగా చల్ల రాజు. ప్రధాన కార్యదర్శిగా కే లోతు పాపారావు. సహాయ కార్యదర్శిగా కోడెం సీతారాములు. కోశాధికారిగా ఎస్.కె హుస్సేన్ బి తో పాటు 16 మందిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. మహాసభ కొత్తగా తెచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని. 200 రోజులు పని దినాలు కల్పించాలని. ఎలాంటి షరతులు లేకుండా రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని. 12 వేల రూపాయల జీవన భృతి వెంటనే ఇవ్వాలని మహాసభ తీర్మానించనైనది. మార్చి 24, 25 తేదీలలో కామారెడ్డిలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సభ అభిప్రాయపడింది. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ. టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్. ఏఐపీకే ఎంఎస్ నాయకులు చల్ల రాజు. రావుల నాగేశ్వరరావు . మేక రామనాథం. పొట్లపల్లి కృష్ణ. కోడం సీతారాములు. గుమ్మడి ఎర్రయ్య. గుమ్మడి సరోజిని. అనసూర్య. సీత. సమ్మక్క. సత్తిరెడ్డి. సక్రు. రాము. రమణ తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ దంత వైద్యుల దినోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 6 (ప్రజాదర్బార్ )నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శుక్రవారం నాడు జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్నిఘనంగానిర్వహించారు ఈ కార్యక్రమానికి.ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా దంత వైద్యసేవలు స్వయంగావైద్యునిగాఅందిస్తున్నానని,గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు దంత వైద్య సేవలు మెరుగ్గా ఉండేందుకు కృషి చేస్తానని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణలో దంత వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.గుండె,ప్రేగు,ఇతర ఆపరేషన్ లు చేసేముందు దంత వైద్యుల సూచనలు కూడా తీసుకుంటారని అన్నారు.నవజాత శిశువులలో వచ్చే పండ్లు తొలగింపులో వైద్యులపాత్రఎంతోముఖ్యమన్నారు.నోటిలో పండ్లు బాగుంటే శరీరం బాగుంటుందని అన్నారు. శాసనసభ్యులు శిబిరంలో స్వయంగా రోగులను పరీక్షించి దంత వైద్య సేవలు అందించారు.అనంతరం ఆసుపత్రి లోని వైద్యుల సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమాదేవి,ప్రభుత్వ సాధారణ



ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి,డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్,దంత విభాగపు అధిపతి డాక్టర్ శైలజ,సివిల్ సర్జన్ ఆర్.ఏం.ఓ.డాక్టర్ రవిశంకర్,దంత వైద్యులు డాక్టర్ నాగ మాధురి,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ రోహిత్, మార్కెట్కమిటీచైర్మన్రమణారావు,మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్,సిందుజా, సునీత, ఆస్పత్రి ఏ.డి.వసంత్, ఇతర కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో రోటీగూడలో ఉచిత పశు వైద్య శిబిరం



జన్నారం, మార్చి 06 (ప్రజాదర్బార్) జన్నారం మండలం రోటీగూడ గ్రామంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్థక, వైద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాడి పశువుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల నివారణకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా చికిత్సలు అందించారు. అలాగే పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వైద్య సేవలను కూడా అందించారు. ఫీడ్ బజార్ వారి సహకారంతో పాడి పశువులకు ఉచితంగా దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గోపాల్, మండల పశువైద్య అధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్, ఉపసర్పంచ్ సత్తయ్య, జిల్లా గోపాల మిత్ర సూపర్వైజర్ రవి, గోపాల మిత్రలు రమేష్, రాజన్న, వైద్య సిబ్బంది కిషన్, సాగర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఉమేష్, ఫీడ్ బజార్ మేనేజర్ రాజేందర్ (జన్నారం) తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్థక అభివృద్ధి కోసం ఇలాంటి వైద్య శిబిరాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

## ఆర్థిక చేయూత నందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల యాజమాన్యం

ముధోల్, మార్చ్ 06(ప్రజాదర్బార్):శ్రీ సరస్వతీ విద్యాపీఠం (రి) తెలంగాణ, హైదరాబాద్ సంచాలితము ద్వారా నడుపబడుచున్న ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక చేయూత నందించుటకు దాతలు ముందుకు వచ్చి పిల్లల ఫీజులు పూర్తిగా చెల్లించి సహృదయాన్ని చాటుకున్నారు. రెండు రోజుల క్రితం ముధోల్ మున్నూరు కాపు సంఘ పెద్దలు మహాలక్ష్మి గల్లిలో ఇటివలి కాలంలో అకాల మరణం చెందిన కన్కాపురం రవి గారి కూతురు కన్కాపురం రాజశ్రీ (2.వ) , కుమారుడు కన్కాపురం రాజన్న(నర్సరీ) ఫీజు చెల్లించగా... గత మూడు నెలల క్రితం నార్వే దేశంలో ఉద్యోగం చేస్తున్న ముధోల్ వాసి బాయమొల్ల శివదాస్ విఠోలి గ్రామానికి చెందిన పేద విద్యార్థిని కాలేవార్ సమీక్ష (2.వ) యొక్క ఫీజు చెల్లించారు. అలాగే అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ముధోల్ కు చెందిన ఆకుల తిరుపతి గౌడ్ ఆకుల మాధవి కుమార్తె ఆకుల నవ్య శ్రీ ముధోల్ సాయి మాధవ్ నగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని ఠాకూర్ నిత్య శ్రీ (జూనియర్ కేజి) యొక్క సంవత్సరం ఫీజు చెల్లించి దాతృత్వం చాటుకున్నారు. దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు అక్షర జ్ఞానం అందించుటకు ఆర్థిక సహాకారం అందించడం సంతోషించదగిన విషయం. ఆర్థిక చేయూత నిందించిన దాతలకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ ముధోల్ పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, సంచాలిత సమితి



సభ్యులు ఆచార్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్ మాట్లాడుతూ... శ్రీ సరస్వతీ శిశు మందిరాలలో అతి తక్కువ ఫీజులకు నాణ్యమైన విద్యతో పాటు సంస్కారవంతమైన విద్యను అందించడం జరుగుతుందని పాఠశాలలో అతి తక్కువ ఫీజులు ఉన్నప్పటికీ వాటిని కూడా చెల్లించలేని స్థితిలో చాలా మంది ఉన్నారని అలాంటి వారిని గుర్తించి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాకారం అందించినట్లయితే వారు మంచి చదువులు చదువుకుని భవిష్యత్తులో ఉత్తమ స్థాయిలో ఉండి సహకారం అందించిన వారికి రుణపడి ఉంటారని ఇలాంటి సహకారం అందించుటకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు.

## కార్యసిద్ధిని కలిగించే దైవం శ్రీ లక్ష్మీ గణపతి స్వామి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,6,జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి జయభేరి కాలనీ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ గణపతి, కాశీ విశ్వనాథ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూర్చే దైవం వినాయకుడని, లక్ష్మీ గణపతి స్వామి కృపా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ చైర్మన్ ఆదిరెడ్డి రవీందర్ రెడ్డి, సభ్యులు రామ్మోహన్, నరసింహ, నరేందర్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మనోజ్ కుమార్, విశ్వనాథ శర్మ, ఆదిరెడ్డి రాజిరెడ్డి, ఓబి రాజు, గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి, జి రాజిరెడ్డి, సంజీవరెడ్డి, సదానందం, విలాస్ కుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మేడికుందలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలకు శ్రీకారం

### 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామంలో శుభ్రతా కార్యక్రమాలు



వట్‌పల్లి, మార్చి 6 (ప్రజా దర్బార్): ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా వట్‌పల్లి మండలంలోని మేడికుంద గ్రామంలో శుక్రవారం కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత మరియు మౌలిక వసతుల మెరుగుదల లక్ష్యంగా ఈ కార్యక్రమాలను గ్రామస్థుల సహకారంతో నిర్వహించారు. కార్యక్రమం మొదటి రోజు అయిన మార్చి 6న ఉదయం గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి వెంట పెరిగిన పనికిరాని మొక్కలను తొలగించారు. అలాగే రహదారి వద్ద ఎగుడు దిగుడు గా ఉన్న మట్టిని లెవెల్ చేసి రహదారిని సమతలంగా మార్చారు. గ్రామ పరిసరాలు శుభ్రంగా ఉండేలా ప్రత్యేకంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని రహదారులు, కాలువలు, పరిసర ప్రాంతాలను శుభ్రపరచి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి చంద్రకళ–కాచూర్ రావు ఆధ్వర్యం వహించగా, గ్రామ కార్యదర్శి చరణ్ రాజ్,సమన్వయం చేశారు. వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ పంచాయతీ వర్కర్లు, మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామంలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, పరిశుభ్రతను ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా గ్రామ నాయకులు పిలుపునిచ్చారు.

## సైబర్ నేరాలు ఆన్లైన్లో మోసాలు డ్ర గ్స్ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ కళాబృందంతో అవగాహన సదస్సు



మేళ్లచెరువు మార్చి 6 ప్రజా దర్బార్మేళ్లచెరువు మండల పరిధిలోని రామాపురం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లాఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు, సూర్యాపేట సైబర్ సెక్యూరిటీ వింగ్ సి ఐ లక్ష్మి నారాయణ, ఆధ్వర్యంలో మేళ్లచెర్వు ఎస్సై పరమేష్ ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపై, ఆన్లైన్ మోసాలపై, షీ టీమ్స్, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారుసీఐ లక్ష్మినారాయణ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, ఆన్లైన్ మోసాలపై, షీ టీమ్స్, డ్రగ్స్ పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎస్సై పి పరమేష్ మాట్లాడుతూ ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికాకుండాబ్యాంక్ ఏటీఎంకార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపకూడదన్నారు ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. డిజిటల్ అరెస్టు మోసం పై అవగాహనా పెంచుకోవాలి అలాగేపిల్లలు, మహిళలు వేధింపులపై100కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని, సైబర్ క్రైమ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో అవగాహనకల్పించారుఈ కార్యక్రమంలో ప్రభుత్వపాఠశాల హెడ్మాస్టర్ భూక్య రాములు, రామాపురం గ్రామ సర్పంచ్ నాగులుమీరా,ఉపాధ్యాయులు మధు, ఉపాధ్యాయురాలు రహన, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వీరాంజనేయులు కానిస్టేబుల్ మధుకర్ రెడ్డి, కళాబృందం ఇంచార్జి యల్లన్న ,సభ్యులు గోపయ్య, చారి,కృష్ణ, గురులింగం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## దేవగిరి పట్నం లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

ములుగు, మార్చి 06(ప్రజాదర్బార్):ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణానికి, బోరు వేయడానికి గ్రామస్థులతో కలిసి స్థలాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో దేవగిరిపట్నం గ్రామంలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క గ్రామంలో గిరిజన బంజారా, శ్మశాన వాటిక ,బోరు నిర్మించడానికి సహకరించినందుకు మంత్రి సీతక్క కు గ్రామస్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారితో పాటు ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి,గ్రామ సర్పంచ్ పులమ్మ సంతోష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ధరావత్ బద్రు, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్



పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,గ్రామ సీనియర్ నాయకులు వంశీ రెడ్డి,లక్ష్మారెడ్డి, సమ్మయ్య,నాయకులు అభ్రోజ్,గూడెపు రాకేష్,బాల బ్రహ్మచారి కిషన్ మహారాజ్,గ్రామ సీనియర్ నాయకులు వార్డు సభ్యులు పోరిక పూర్ణచందర్, వాంకుడోత్ బాలు, పాల్గొన్నారు.

# మహిళలకు అవకాశాన్ని ఇవ్వండి సమాజ అభివృద్ధిని పొందండి:మంత్రి సీతక్క

నిజామాబాద్ మార్చ్ 06: ప్రజాదర్బార్ ప్రతినిధి: మహిళలకు అవకాశాలు ఇవ్వటం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడతామని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసురి సీతక్క అన్నారు. శుక్రవారం నాడు స్థానిక విజయలక్ష్మి గార్డెన్లో ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా లినిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్లి ఆధ్వర్యంలో మహిళా సాధికారతకు అవగాహన సదస్సును నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం వందేమాతర గీతాన్ని ఆలపించి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిజిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్కలి పాల్గొని మాట్లాడుతూ 1911లో కమ్యూనిస్టు నాయకురాలు జంక్షన్ అన్నగారి ఉన్న మహిళల అసమానత్వాన్ని నివారించుటకు పోరాటం చేశారు. దాన్ని పురస్కరించుకొని మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా నిర్వహించుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందనీ అందులో భాగంగా 2026 సంవత్సరానికి గాను "గివ్ టు గైన్" అన్న నినాదాన్ని తీసుకోవడం జరిగిందని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలను ఇచ్చినట్లయితే వారి నుండి సమాజ అభివృద్ధికి ఎంతో పొందుతామని అర్థాన్నిస్తుందని దానికి అనుగుణంగానే ఐక్యరాజ్యసమితి ఇచ్చిన పిలుపుమేరకు మనందరం మహిళలకు ఆ అవకాశాలను ఇవ్వటమే కాకుండా వారికి బాసట గా నిలుద్దాము అని అన్నారు. మహిళా సాధికారత సాధించడంలో లింగ విభేదాన్ని విడనాడాలని , గివ్ టు గైన్ అన్న నినాదాన్ని సార్థకత చేసుకుంటూ సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు పాటుపడదామని పిలుపునిచ్చారు. చదువు, క్రమశిక్షణతో మనం మనంగా నిరూపించుకోవాలని అది చదివైనా, పని అయినా ఏ రంగంలోనైనా మనంగా నిరూపించబడాలని అన్నారు. ఓటమి అనేది విజయానికి నాంది అన్న నానుడిని ఆదర్శంగా తీసుకోవాలని అబ్రహం లింకన్, మదర్ తెరిసా, మేరీకాన్ లాంటి ఆదర్శవంతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని మన అభివృద్ధికి అడుగులు వేయాలని అన్నారు. నేడు మహిళా సాధికారతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా అనేకమందికి జీరో వడ్డీ రూపేనా రుణాల అందిస్తూనే అనేక మందిని గొప్ప వ్యాపారవేత్తలుగా కోటి మందిని



మహిళా వ్యాపారవేత్తలుగా చేయటమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు అంతేకాకుండా రాష్ట్రంలో 15 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు మహిళా సంఘాలలో సభ్యత్వాలను కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు కి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లినిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్యలి మాట్లాడుతూ సమాజంలోని మహిళల విజయాలను యువతగా మీకు పరిచయం చేయాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చైతన్యవంతమైన యువతకి అందించాలని లక్ష్యంతో సమాజంలోని చీడపీడలైన డ్రగ్స్ వంటి మహమ్మారిపై అవగాహన కల్పించాలని నేటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు నిజామాబాదు వ్యవసాయ ఆధారిత జిల్లాగా వ్యవసాయము వాణిజ్యము వైద్య పరంగా జిల్లాపై చుట్టుపక్కల ఉన్న జిల్లాలు ఆధారపడి ఉన్నాయని అలాంటి పరిస్థితుల్లో భద్రత కల్పించాలని ఆ భద్రత లో భాగంగా భద్రత , ట్రాఫిక్ భద్రత , సైబర్ భద్రత తదితర విషయాలపై యువతకు అవగాహన కల్పించి చైతన్యవంతులుగా చేయటమే నేటి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ , అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా , రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి , నిజామాబాద్ మేయర్ కె.ఉమారాణి, నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ కన్వీనర్ డిసిపి(అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి , ట్రెజరర్ కే.సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కవిత రెడ్డి , ఎన్.ఎస్.సి సభ్యులు కాకతీయ కాలేజ్ రజినీకాంత్ , కామారెడ్డి ఏసిపి చైతన్య రెడ్డి , కామారెడ్డి డి.ఎఫ్.ఓ నిఖీత , నుడా చైర్మన్ కేశ వేణు, వివిధ కళాశాలకు చెందిన విద్యార్థిని లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలి

**-- కిష్టంపేట సర్పంచ్ పురుషోత్తం భాగ్య,**

కాల్వశ్రీరాంపూర్,మార్చి 06(ప్రజాదర్బార్):గ్రామీణ ప్రాంతాల్లోని 5ఏళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని,ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కిష్టంపేట సర్పంచ్ పురుషోత్తం భాగ్య అన్నారు.శుక్రవారం కిష్టంపేట గ్రామంలోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పురుషోత్తం భాగ్య హాజరై చిన్న పిల్లలకు అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామంలోని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని,చిన్నారులను ప్రైవేటు పాఠశాలకు పంపకుండా తమ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,వారికి అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.రాష్ట్ర శిశు సంక్షేమ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపుతున్న సందర్భంగా పిల్లలకు మంచి ఆహారం,దుస్తులు,ఆటవస్తువులు



కల్పిస్తున్నందున తల్లిదండ్రులు అది గమనించి ప్రైవేట్ బడుల్లో పిల్లలను చేర్పించకుండా అంగన్‌వాడీ కేంద్రానికే పంపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్య తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి,అంగన్వాడి టీచర్ గీసా దేవేంద్ర,స్కూల్ టీచర్ షబానా,శిరీష,చంద్రమౌళి మరియు పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బి ఎస్ పి జోనల్ కోఆర్డినేటర్ గా బానోత్ రవీందర్ నాయక్

– నాచారం, మార్చి 6( ప్రజాదర్బార్ )తెలంగాణ రాష్ట్ర స్టేట్ ఈసీ మీటింగ్ లో మన జాతీయ అధ్యక్షురాలు బహన్ కుమారి మాయావతి నాయకత్వంలో సెంట్రల్ కోఆర్డినేటర్స్ అతార్ సింగ్ మరియు సురేష్ ఆర్య ల ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ జిల్లా ప్రస్తుత అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్‌ను జోనల్ కోఆర్డినేటర్ గా నియమించారు. ఈ సందర్భంగా బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనార్టీలు అందరూ కలిస్తే అవలీలగా రాజ్యా ధికారం సాధించవచ్చునని అన్నారు. ఈ మనువాద పార్టీలను అంతమొందించాల్సిన అవసరం ఉన్నదని దానికి ప్రత్యామ్నాయం కేవలం బహుజన సమాజ్ పార్టీయే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జులు గౌడ సుదర్శన్. రాగీరి జ్ఞానేశ్. జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి మల్లేష్. జిల్లా ప్రధాన కార్యదర్శి సుక్క దయానంద్. జిల్లా కార్యదర్శి జిల్లా ట్రెజరర్ కొప్పు రాజయ్య. జిల్లా బి విఎఫ్ కన్వీనర్ విజయ్. ఆఫీస్ సెక్రటరీ రమాకాంత్, మేడ్చల్ అసెంబ్లీ ఇన్చార్జి మల్లె పోగు వి జయరాజ్, ఉప్పల్ అసెంబ్లీ ఇన్చార్జి కొండ అప్పారావు, ఉప్పల్ అసెంబ్లీ



ప్రెసిడెంట్ మింద్రాల నరసింహారావు, కూకట్పల్లి అసెంబ్లీ ఇన్చార్జి జేరిపోతుల వెంకట్ స్వామి, గ్యార గోవర్ధన్, మరియు అసెంబ్లీ మండల్ సెక్టార్ బూత్ నాయకులు కూడా పాల్గొన్నారు.

# ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల లో జిల్లా స్థాయి వికసిద్భారత్ పోటీలు

జగిత్యాల, మార్చి 06,(ప్రజాధర్బార్) జగిత్యాల పట్టణంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల లో మార్చ్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు వికసిద్భారత్ జగిత్యాల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించబడును. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ దీనికి న్యాయ నిర్ణయితలు ఐదుగురు విద్యార్థులను జిల్లా జగిత్యాల స్థాయి స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపిస్తారు. రాష్ట్రస్థాయి విద్యార్థులు ఈనెల 10వ తేదీన బడ్జెట్ గురించి ఉపన్యాస పోటీలు పాల్గొనవచ్చు. రాష్ట్రస్థాయిలో ఎంపిక కాబడ్డ విద్యార్థులు న్యూఢిల్లీలో పార్లమెంట్ హౌసులో ప్రసంగించే అవకాశం పొందుతారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ హరి గల అశోక్ మాట్లాడుతూ యువత ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు . ఈ సందర్భంగా జిల్లాస్థాయి కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జిల్లాలోని యువత పాల్గొని నూడిల్లో పార్లమెంటులో ప్రసంగించే అవకాశాన్ని




పొందవచ్చునని తెలిపారు ఈ సందర్భంగా కార్యక్రమం పోస్టర్ను గౌరవ అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం జిల్లా యువజన అధికారి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి రాజు, గోవర్ధన్, సాయి మధుకర్, శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వంలో రైతులు సుభిక్షం

## - ప్రభుత్వ సబ్సిడీ యంత్రాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి- రైతులకు శిక్షణ తప్పనిసరి- రైతులు విలువ ఆధారిత పంటలను పండించాలి-సన్నాలపై రైతులు దృష్టి సారించాలి

నెక్కొండ ప్రజాదర్బార్ మార్చి6:నెక్కొండ పట్టణ కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో నర్సంపేట నియోజకవర్గ స్థాయిలో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ఏర్పాటు చేసారు. రైతులకు రోటవేటర్లు, స్ప్రేయర్లు, వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాలు, 11 చాళ్ల నాగళ్ళు తో పాటు మొత్తం 86 వివిధ రకాల పరికరాలు, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్ పంపిణీ చేశారు. "వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ"(ఆత్మ) లో భాగంగా, వ్యవసాయంలో రైతులకు సామర్థ్యం, నైపుణ్యత పెంపు మరియు మద్దతు సేవలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ పాలయి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు "గత ప్రభుత్వం, ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయ పరికరాలను సబ్సిడీ పై రైతులకు అందించడం నిలిపివేసిందని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ యంత్ర పరికరాల సబ్సిడీ పథకాన్ని పునరుద్ధరించడం సంతోషకరమన్నారు. 16.5 లక్షల రూపాయలతో 86 మంది రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీ పైన అందిస్తున్నమని, ఈ ఆర్థిక సంవత్సరంలో నర్సంపేట నియోజకవర్గ రైతులకు 95 లక్షల రూపాయల విలువ గల సబ్సిడీ యంత్ర పరికరాలను రైతులకు ప్రభుత్వం కేటాయించిందని, నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి, నియోజకవర్గ రైతులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. "ఆత్మ" పథకంతో రైతులకు సరికొత్త సాంకేతిక విధానాలను, రైతులు అవగాహన చేసుకుని వ్యవసాయంలో సత్ఫలితాలు, లాభాలు పొందాలని తెలిపారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతు రైతుకు ప్రతి రైతుకు సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వం ప్రాముఖ్యతనిస్తుందని, సబ్సిడీ ద్వారా



పొందిన యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని "ఆత్మ" తరపున వ్యవసాయ శాఖ రైతులకు నిర్వహించే వివిధ రకాల శిక్షణను రైతులు సద్వినియోగపరుచుకోవాని, అన్నారు. "ఆత్మ" జిల్లా, ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయనిర్మల మాట్లాడుతూ,"ఎగుమతికి అనువైనటువంటి వరిలో సన్న రకాలను, వచ్చే వానకాలం నుండి రైతులు ప్రత్యేకంగా దృష్టి సారించి సాగు చేయాలని, వ్యవసాయమే కాకుండా అనుబంధ రంగాలైన వివిధ రంగాల్లో కూడా "ఆత్మ" ద్వారా శిక్షణ తీసుకుని నైపుణ్యం పెంచుకొని, విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేసి అధిక లాభాలను అర్జించాలని రైతులను కోరారు. కూలీల కొరత ఉన్న నేపథ్యంలో, అధునాతన వ్యవసాయ యంత్ర పరికరాల ద్వారా కూలీల కొరతను అధిగమించి వ్యవసాయంలో విజయాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు, నర్సంపేట నియోజకవర్గ 6 మండలాల యంత్ర పరికర లబ్ధిదారులు, "ఆత్మ" నియోజకవర్గ కమిటీ సభ్యులు, నెక్కొండ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పరిశుభ్రత పారిశుద్ధ్యలను పూర్తిస్థాయిలో నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ మార్చి 06 : ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికా కార్యాచరణలో భాగంగా గ్రామాలలో పరిశుభ్రత పారిశుద్ధ్యం పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు గ్రామంలో చేపట్టిన పరిశుభ్రత పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు. కలెక్టర్ గ్రామంలో పర్యటిస్తూ పరిశుభ్రత పరిశుద్ధం పనులు గ్రామంలో పూర్తిస్థాయి నిర్వహించాలని గ్రామంలో ప్రతి కాలనీలో చెత్త లేకుండా శుభ్రం చేయాలని మురికి కాలువలను రోడ్డులకు ఇరువైపులా ఉన్న చెత్తను శుభ్రం చేయాలన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా కోసం ట్యాంకులలో క్లోరినేషన్ చేపట్టాలని, వాటర్ ట్యాంకులు ప్రతినెల శుభ్రం



చేయాలన్నారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరానికి మార్చి నెల చివరి నెల కావడంతో ఇంటి పన్నులను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ శ్రీరాములు, ఎంపీడీవో, సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపల్ చైర్పర్సన్ గా పావుశెట్టి సునీల్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరణ

## - పరకాల పట్టణ అభివృద్ధి ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పాలక మండలి పని చేయాలి-రేవూరి ప్రకాష్ రెడ్డి - పరకాల మున్సిపాలిటీ నూతన పాలక మండలి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల ప్రజాదర్బార్ మార్చ్ 06పరకాల పట్టణ అభివృద్ధి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత పరకాల మున్సిపాలిటీ కొత్త పాలకవర్గం పైన ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పరకాల మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా విచ్చేసిన ఆయన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పాలక మండలి సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాతో కౌన్సిలర్లను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ పరకాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు మున్సిపాలిటీ పాలక మండలి కృషి చేయాలని కోరారు.పరకాల పట్టణ అభివృద్ధికి నూతన కౌన్సిలర్లు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పరకాల మున్సిపాలిటీ నూతన పాలకవర్గం మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా 115 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి6: 115వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముడుపు నళిని రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు అనేక చట్టాలు హక్కులు ఉన్నాయని, వాటిని రక్షించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, నేడు వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. మహాత్మా గాంధీ కన్న కలలు తీరకపోగా మిట్ట మధ్యాహ్నం మహిళలు తిరగలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తూ ఉండిపోతుందే తప్ప వారికి రక్షణ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆమె మండిపడ్డారు. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వాలు ఉన్నటువంటి రాష్ట్రాలలో రోజుకు పదుల సంఖ్యలో మహిళలపై గోరాతి ఘోరాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టాలు రూపొందించి,కఠినంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మహిళలకు రక్షణ కోసం షీ టీంలు ఏర్పాటు చేసి,ప్రతి మండల కేంద్రంలో మహిళా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి వాటి నుంచి మహిళలకు రక్షణ కల్పించే




విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అంతకుముందు పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించి సమావేశం ప్రారంభించారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి అమీనా ఖాన్,అక్తర్, ఉమా, కన్నాకి వందన, ఏ అనసూయ, ఏ లక్ష్మి తదితర మహిళలు పాల్గొన్నారు.

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

# 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ

## - ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉచిత వైద్య శిబిరం ప్రారంచిన:వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట, ప్రజాదర్బార్ మార్చి 6:ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రారంభించారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతంపలికారు.పిహెచ్సిలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య సేవల రూం,ఎక్స్రే రూం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలను, వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యమని. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ వైద్యులు ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేస్తారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఇలాంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సదుపాయాలు అందేలా ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని.వర్ధన్నపేట నియోజకవర్గంలోని పేద ప్రజలకు వైద్య చికిత్సల కోసం అధిక మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు చిన్నవిగా కనిపించినప్పటికీ వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకుసూచించారు.గ్రామాల్లో



నివసించే ప్రజలకు వైద్య సదుపాయాలు సులభంగా అందేలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుంది ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నరు వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించించుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే అనారోగ్య సమస్యలను ముందుగానే నివారించుకోవచు ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కావున ప్రజా ప్రతినిధుల నాయకులందరూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలందరూ ఈ సేవలు సద్వినియోపరుచుకునే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ డి ఎం హెచ్ ఓ అప్పయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారు : జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ మార్చి 06 : విద్యార్థులు పరీక్షల సమయంలో భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామంలో కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని అడిగి తెలుసుకున్నారు. అందులో పదవ తరగతి ఎంతమంది, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎంత మంది ఉన్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై రాబోయే బోర్డు పరీక్షలపై పలు సూచనలు చేశారు.కొన్ని సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత అయ్యేలా చూడాలన్నారు. పాఠశాలలో ఉన్న కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ ని క్షుణ్ణంగా పరిశీలించి ల్యాబ్ లో విద్యార్థుల శిక్షణను పరిశీలించి తగు సూచనలు చేశారు. పాఠశాల మొత్తం తిరుగుతూ విద్యార్థుల డార్మిటరీ రూమ్ లను పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి



రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. వంటకు అవసరమైన కూరగాయలు, ఎగ్స్,కందిపప్పు, పండ్లు, తదితర వస్తువులు ఎప్పుడికప్పుడు తాజాగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం బట్టి విక్ర మార్క కుమారుడి ఘనంగా వివాహ వేడుకలు

ప్రజా దర్బార్ కందుకూర్ మార్చి 6 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం.మల్లు వారి ఇంటి పెళ్లి సందడిలో కాంగ్రెస్ నేతలు సీఎం రేవంత్ రెడ్డి, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్ సహా మంత్రులు, కేంద్ర నాయకులు హాజరు.అయ్యారు ముఖ్య అతిథులకు ఆహ్వానం పలికిన కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్చార్జి.లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కుమారుడు సూర్య విక్రమాదిత్య వెడ్స్ సాక్షి వివాహ శుభకార్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్ గారు సహా మంత్రులు, కాంగ్రెస్ కేంద్ర అగ్రనాయకత్వం, విపక్షాల ముఖ్య నేతలు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు భట్టి గారి ఇంట పెళ్లికి వచ్చిన అతిరథ మహారథులకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి మాజీఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆహ్వానం పలికారు. వివాహానికి వచ్చే హస్తం నేతలు, కార్యకర్తలు, మహిళలు,



ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాఅన్ని ఏర్పాట్లు. చేశారు. మల్లు వారి పెళ్లి వేడుకకు సహకరించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు కిచ్చెన్నగారు తెలిపారు ఈ వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డిపాల్గొన్నారు

# నగరాన్ని ఐదేండ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతాలి :ఎమ్మెల్యే శ్రీ యెన్నం

మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా దర్బార్ మార్చ్ 06:మహబూబ్ నగర్ నగరాన్ని వచ్చే ఐదేళ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని 31వ డివిజన్ గణేష్ నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం వివరాలను అధికారులకు, ప్రజలకు వివరించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మహబూబ్ నగరంలోని 60 డివిజన్లు తనవేనని, ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మాత్రమే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తమపై నమ్మకం ఉంచారని చెప్పారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకునే బాధ్యత తమపై ఉందని, అందుకే నగర అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపనలు ప్రారంభమవుతాయని తెలిపారు.నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.220 కోట్లను మంజూరు



చేశారని తెలిపారు. అలాగే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ.603 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. త్వరలో ప్రతి డివిజన్ అభివృద్ధి పనుల కోసం రూ.50 లక్షలు అందించనున్నట్లు వెల్లడించారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ నాగులమ్మ నిండు జాతర

## -వందలాదిగా తరలివచ్చిన భక్తజనం -మొక్కులు చెల్లించుకున్న భక్తజన సమూహం - అగ్ని గుండంలో నడిచిన స్వామీజీ





మంగపేట,మార్చి 06 ( ప్రజాదర్బార్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని వాగోడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి రాజుపేట శివారులో గిరిజన గ్రామమైన లక్ష్మీ నరసాపురంలో వెలిసిన శ్రీ నాగులమ్మ మహా జాతర కడువైభంగా జరుగుతున్నది. ఈనెల 3న ప్రారంభమైన జాతర చుట్టుపక్కల మండలాలతో పాటు వివిధ సుధూర ప్రాంతాల నుంచి వందలాదిమంది భక్తులు వచ్చి మూడు రోజులపాటు జాతరను తిలకించి వనదేవతలకు ముగ్గులు చెల్లించుకున్నారు. మూడవ రోజు అయిన నాగులమ్మ మహా జాతర సందర్భంగా గురువారం అర్ధరాత్రి శ్రీ నాగులమ్మ పగిడిద్దరాజుల కళ్యాణం కడు కమనీయంగా జరిగింది. ఆలయ మేనేజింగ్ ట్రస్ట్ రామకృష్ణ స్వామీజీ వివిధ రకాల రంగులతో పెద్ద పట్నం బోసి ఆదివాసి సాంప్రదాయ ప్రకారం కళ్యాణ వైభోగాన్ని నిర్వహించారు. తదనంతరం శ్రీ నాగులమ్మ ఉపాసకులు రామకృష్ణ స్వామీజీ అర్ధరాత్రి దాటిన తర్వాత ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండంలో సుమారు రెండు గంటల పాటు నడిచి భక్తులను అబ్బురపరిచారు. కళ్యాణాన్ని అగ్నిగుండాలలో నడుచుట తిలకించిన భక్తులు పులకించిపోయారు.అనంతరం శుక్రవారం తెల్లవారుజామున నుంచి నాగులమ్మ భక్తులు ఆలయ ప్రాంగణంలో గల వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రోజంతా భక్తులు నవ నాగులమ్మ తో పాటు పగిలిద్దిరాజు గోవిందరాజులు శ్రీ సమ్మక్క సారలమ్మ వంటి వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం అంతా నాలుగు



రోజులపాటు భక్తులతో కిరికిటలాడింది. ఈ జాతరలో ఆలయ ప్రధాన పూజారి బాడిషా నాగ రమేష్, బాడిషా నవీన్ ల తోపాటు సహచర పూజారులు, వడ్డెలు, ఆదివాసి కుల పెద్దలతో పాటు వివిధ పార్టీల ముఖ్యులు నాయకులు యువజనలు మహిళలు తదితరులు పాల్గొన్నారు. సుమారు 20వేల మంది భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనులను పరిశీలించిన పంకెన గ్రామ పాలక వర్గం

### హాజరైన సర్పంచ్ పాగె వైకుంఠం,ఉపసర్పంచ్ మేకల రాజక్క,వార్డ్ సభ్యులు



(పలిమెల మార్చి 6 (ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలం పంకెన గ్రామంలో తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిన్న గౌరవ పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం ఆధ్వర్యంలో ఎంపీ యుపిఎస్ పాఠశాలలోఅదేవిదంగా అంగన్ వాడి కేంద్రాలలో గ్రామపంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల, అంగన్వాడీ సెంటర్ లా పరిసరాలను శుభ్రంగా ఊడిపించారు. చెట్లకు నీళ్లు పట్టించారు.పంకెన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పారిశుధ్య పనులపై దృష్టి సాధించారు. గ్రామాన్ని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడ సమస్యఉంటే అక్కడ పారిశుధ్య పనులు చేసి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అందుకు మా పాలక వర్గం మీకు అన్ని రకాలుగా సహకరిస్తుందని గ్రామ సర్పంచ్ , సిబ్బందికి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పంకెన గ్రామ గౌరవ సర్పంచ్ పాగె వైకుంఠం గారు, ఉప సర్పంచ్ మేకల రాజక్క గారు, వార్డు సభ్యులు బొచ్చు తిరుపతి,పాగె సంతోష్ ఎండి. దస్తగిరి,ఎంపీయుపిఎస్ స్వప్న రాణి ఇన్చార్జి హెచ్ఎం గారు, సంతోష్ సార్ , అంగన్వాడీ టీచర్ పాగె నిర్మల, అంగన్వాడీ సహాయకులు ఒద్ది సారక్క, గోసుల రాధిక, గ్రామస్తులు ఎర్ని తిరుపతి,దుర్గం అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది రామక్క, మహిమూద్, నాగయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# మరకత శ్రీ లక్ష్మీగణపతికి సంకటహర చతుర్థి పూజలు

అల్వాల్, ఫిబ్రవరి 6 (ప్రజాదర్బార్) : అల్వాల్ పట్టణం కనజిగూడలోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో శుక్రవారం మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సంకటహర చతుర్థి పురస్కరించుకొని సుప్రభాత సేవ, వస్త్రాలంకరణ సేవ, సువర్ణ పుష్పార్చన, లక్ష్మీ గణపతి మూల మంత్రం, మరకత శ్రీ మహాలక్ష్మి హోమాలను ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ వోతుక్కూరు సత్యనారాయణ శాస్త్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ దశమ వార్షిక బ్రహ్మోత్సవ ఉత్సవాలు ఏప్రిల్ 5 ఆదివారం నుండి 7 మంగళవారం వరకు అంగరంగ వైభవంగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న వారికి మరకత శ్రీలక్ష్మి గణపతి లాకెట్ ఇవ్వబడుతుందని, హోమాలలో పాల్గొన్న వారికి హోమ వస్త్రాలు, మహా ప్రసాదాలు, భోజన వసతులు కల్పించబడుతాయని తెలియజేశారు. పాల్గొనే భక్తులు ముందుగానే



గోత్రనామాలతో పేర్లు నమోదు చేసుకోవాలని భక్తులను కోరారు. ఆలయ అభివృద్ధికి తగు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బి ఎస్ పి జోనల్ కోఆర్డినేటర్ గా బానోత్ రవీందర్ నాయక్

- నాచారం, మార్చి 6( ప్రజాదర్బార్ )తెలంగాణ రాష్ట్ర స్టేట్ ఈసీ మీటింగ్ లో మన జాతీయ అధ్యక్షురాలు బహన్ కుమారి మాయావతి నాయకత్వంలో సెంట్రల్ కోఆర్డినేటర్స్ అతార్ సింగ్ మరియు సురేష్ ఆర్య ల ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ జిల్లా ప్రస్తుత అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ ను జోనల్ కోఆర్డినేటర్ గా నియమించారు. ఈ సందర్భంగా బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనార్టీలు అందరూ కలిస్తే అవలీలగా రాజ్యాధికారం సాధించవచ్చునని అన్నారు. ఈ మనువాద పార్టీలను అంతమొందించాల్సిన అవసరం ఉన్నదని దానికి ప్రత్యామ్నాయం కేవలం బహుజన సమాజ్ పార్టీయే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జులు గౌడ సుదర్శన్. రాగిరి జ్ఞానేశ్. జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి మల్లేష్. జిల్లా ప్రధాన కార్యదర్శి సుక్క దయానంద్. జిల్లా కార్యదర్శి జిల్లా ట్రెజరర్ కొప్పు రాజయ్య. జిల్లా బి విఎఫ్ కన్వీనర్ విజయ్. ఆఫీస్ సెక్రటరీ రమాకాంత్, మేడ్చల్ అసెంబ్లీ ఇన్చార్జి మల్లె పోగు వి జయరాజ్, ఉప్పల్ అసెంబ్లీ ఇన్చార్జి కొండ అప్పారావు, ఉప్పల్ అసెంబ్లీ



ప్రెసిడెంట్ మింద్రాల నరసింహారావు, కూకట్పల్లి అసెంబ్లీ ఇన్చార్జి జేరిపోతుల వెంకట్ స్వామి, గ్యార గోవర్ధన్, మరియు అసెంబ్లీ మండల్ సెక్టార్ బూత్ నాయకులు కూడా పాల్గొన్నారు.

## వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవము



ములుగు, మార్చి 06(ప్రజాదర్బార్):ములుగు జిల్లాలో వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవము వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటి 4 వ వార్డు కౌన్సిలర్ గుంటోజు పావని,5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిల్ల దివ్య,మదన పెల్లి సర్పంచ్ నేత కరుణ తో కలిసి పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ మానిట రింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తూ,సమాజానికి దిక్సూచి గా నిలవాలని అన్నారు. అనంతరం ఆర్ఫన్ పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేశారు., సంస్థ ప్రతినిధులు సిస్టక్ సోలి,సిస్టర్ రెజి చాకో లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ శర్మ,మాధవి, మహేశ్వరి, స్రవంతి, సురేం దర్, ప్రభాకర్, ప్రదీప్, సిస్టర్ తార, సిస్టర్ ఆగ్నేసు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల కు పరీక్ష సామాగ్రి పంపిణి చేసిన వంజరి ప్రవీణ్ -

నాచారం, మార్చి 6 ( ప్రజాదర్బార్ ) మీర్ పేట్ హోసింగ్ బోర్డు డివిజన్ పరిధిలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థుల కు బి ఆర్ ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్ష సామాగ్రి ని పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ని పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, ప్రభుదాస్ లతో పాటు స్థానిక నాయకులు ఉల్లెం బాలరాజు, మల్లేష్ గౌడ్, దేవేందర్ కుమార్, వసంత రావు, వాసు చారి, నవీన్ గౌడ్, మధు ముదిరాజ్, రామకృష్ణ, కిరణ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



### అసాంఘిక కార్యకలాపాలకు

# అడ్డాగా చెరువు తూములు

### - బయట మెరుగులు బాగున్నా లోపల జంతు కళేబరాలతో దుర్వాసనతో కంపు- మురికి నీరు కలుస్తుంటే చెరువు సుందరీకరణ ఎలా..?







ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 06: అసాంఘిక కార్యకలాపాలకు, అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్ గా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు తూములు తయారయ్యాయి. రంగారెడ్డి జిల్లాలోని అతిపెద్ద చెరువులో ఒకటైన ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు, జిల్లాలోనే తలమానికంగా ఉంది, ఒకప్పుడు రాచకాలువ ఫిరంగి కాలువలు ద్వారా షాబాద్ మండలం చందనవల్లి ప్రాంతం నుండి ఒక కాలువ, మరొకటి కడ్తాల్, కందుకూరు, మహేశ్వరం మీదుగా రావిరాల చెరువు మీదుగా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువుకు వచ్చేవి, తద్వారా ఇబ్రహీంపట్నం చెరువు నిండుకుండలా మారినప్పుడు రైతులకు, మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుండేది. కాలక్రమేనా 2003లో చెరువు ఎండినప్పుడు, పెద్ద, చిన్న తూములను రెండు కూడా మూసి వేయడం జరిగింది. రావిర్యాల నుండి వచ్చే కాల్వను మంగళపల్లి, శేరిగూడ, తట్టికాన ప్రాంతాల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా రుద్రారం వద్ద మూసీలో కలిసేది, కానీ నీరు వచ్చే కాలువలు, తుమ్మల నుండి వెళ్లే నీరు రెండు మార్గాలు కూడా కబ్జాకు గురయ్యాయి. దీంతో 1200 మత్స్య కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి, వేలాది ఎకరాలకు నీరు అందకుండా పోయింది, కానీ గత కొద్ది కాలంగా చెరువులో నీరు ఉండడంతో కొంత భూగర్భ జలాలు పెరిగాయనే చెప్పవచ్చు. తాజాగా గత రెండు సంవత్సరాల నుండి ఇబ్రహీంపట్నం మున్సిపల్ బృందావన్ కాలనీ, కె.వి తండా, ఉప్పరగూడ, పోచారం, చర్ల పటేల్ గూడ, కర్ణగూడ, ఎలిమినేడు తో పాటు కందుకూరు మండలానికి చెందిన మాదాపూర్, తిమ్మాపూర్ గ్రామాల నుండి వచ్చే మురుగునీరు నేరుగా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో కలుస్తుంది. ఇక ఎఫ్టిఎల్ లో అనేక అక్రమాలు జరిగాయని పలుమార్లు మీడియా ద్వారా కథనాలు వచ్చినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైడ్రా ఇబ్రహీంపట్నం చెరువుపై ప్రత్యేక దృష్టి సారించింది, సర్వేల వరకు మాత్రమే చేసి వదిలేసింది, హైడ్రా సర్వే ఎందుకు చేసిందో అనే అంశంపై స్థానిక ప్రజలలో తీవ్రస్థాయిలో చర్చనీయ అంశంగా మారింది. తాజాగా గత రెండు సంవత్సరాల క్రితం సార్వత్రిక ఎన్నికలలో 2023 డిసెంబర్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్నికల హామీలో భాగంగా చెరువు సుందరీకరణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు 19 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. తూముల అలంకరణ, ఇనుప కడ్డీలతో ప్రతిష్టాత్మక డిజైన్లతో సుందరంగా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ లోపల మాత్రం చెత్తాచెదారంతో పాటు, జంతు కళేబారాలతో, మద్యం సీసాలతో దర్శనమిస్తుంది. జంతు కళేబారాలు మద్యం సీసాలతో దుర్గంధం వెదజల్లుతుంది. సమయంతో తేడా లేకుండా రాత్రింబగళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. అటు పోలీస్ శాఖ కానీ, మున్సిపల్, ఇరిగేషన్, రోడ్డు భవనాల శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు తీవ్రస్థాయి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పై మెరుగులు దిద్దకుండా, కూలడానికి సిద్ధంగా ఉన్న, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన, తూములను పరిరక్షించాలని స్థానిక నాయకులు కోరుతున్నారు. చెరువు సుందరీకరణ భాగంగా చెరువులో మునిగిన కంపచెట్ల తొలగింపు చేపడతారా లేదా అని సందేహం స్థానిక ప్రజలలో మత్స్యకారులకు చేపలు పట్టడానికి చెరువులోకి వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా పోయిందని ఈ కంపకు వలలు చిక్కుకొని పాడవుతున్నాయని, ముళ్ళు గుచ్చుకోవడం వల్ల చేపలు కూడా చనిపోతున్నాయని, అటు మురుగునీరు, ఇటు కంప చెట్లు వల్ల చేపల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తూ మురుగునీరు కలవకుండా, కంపచెట్లను కూడా తొలగించాలని కోరుతున్నారు.

# ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రజా పాలనలో పాల్గొనే అవకాశం ఉంది



మహబూబ్ నగర్ పతినిధి ప్రజా దర్బార్ మార్చ్ 06: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు అధికారులు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి/ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో సూచించిన 10 థీమ్స్ చాలా బాగున్నాయని మంత్రి కితాబునిచ్చారు. 99 రోజుల కార్యక్రమాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలనీ ఆయన సూచించారు. గ్రామ సభల్లో తాగునీటి సమస్య ను ప్రజలు ప్రస్తావించే అవకాశం ఉందని, తాగునీటి సమస్యను ముందస్తుగా పరిష్కరించేందుకు అధికారులు దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా సమీకృత భవన సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు పై జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో సన్నాహాక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. మూడో విడత నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12 న జరిగే ప్రజా ప్రతినిధుల శిక్షణ చాలా ముఖ్యం అన్నారు. కమ్యూనికేషన్ గ్యాప్ ఉండొద్దని చెప్పారు. గ్రామ సభల్లో ఎక్కువ ఏ ఏ దరఖాస్తులు వస్తాయో అధికారులు అంచనా వేయాలన్నారు. ఈ రెండున్నర ప్రభుత్వ హయంలో గ్రామాల్లో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందిన వారి వివరాలను గ్రామ సభల్లో వెల్లడించాలనీ ఆయన తెలిపారు. లబ్ధిదారుల జాబితా, నోడల్ అధికారుల జాబితా , దరఖాస్తుల వివరాలను అధికారులు మంత్రులు, ఎమ్మెల్యే లకు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో పెండింగ్ పనులు ఏం ఉన్నాయో కనీస సమాచారం ఉండాలన్నారు. పూర్తి సమాచారాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాం అన్నారు. 46 లక్షల మంది మహిళల కు హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఏ రాష్ట్రంలో ఇవ్వని పథకాలు మన రాష్ట్రంలో ఇస్తున్నాం అని ఆయన తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎక్కువ శాతం మహిళలను భాగస్వాములను చేయాలని మంత్రి ఆదేశించారు. ఆరోగ్య శాఖ తనదేనని, ఒక రోజంతా శాఖపై సమీక్ష చేస్తా అని ఆయన చెప్పారు. ఐదు జిల్లాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఒక్కో రోజు తాను పాల్గొంటానని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉన్నాయని, 99 రోజుల కార్యక్రమానికి అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి కూడా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నోడల్ అధికారులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. 15 రోజులకోసారి ఒక థీమ్ పై సమీక్ష చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అటవీ పోడు భూముల సమస్య పరిష్కారానికి రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, అటవీ భూముల సమస్య ఒక్క పాలమూరు జిల్లాలోనే కాదు రాష్ట్రమంతట నెలకొందని ఆయన తెలిపారు. ఆస్పత్రుల అభివృద్ధి కమిటీల సమావేశాలు నిర్వహించేలా చూస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులు నిర్వహించనున్నట్లు ,మొదటి రోజు నుండి చివరి వరకు అదే ఉత్సాహంతో కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. 99 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించటం ఇదే మొదటిసారి అని జిల్లా కలెక్టర్ లు,అధికారులు చొరవ తీసుకొని కార్యక్రమం ను విజయవంతం చేయాలని అన్నారు. గ్రామ సభల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పిస్తే నిరాకరించకుండా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పెన్షన్ లపై త్వరలో నిర్ణయం తీసుకోనుందని తెలిపారు. రాష్ట్రంలో 46 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమం చేపడుతున్నదని తెలిపారు,. మహిళలను,ప్రజలను భాగస్వామ్యులు చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. వేసవి లో త్రాగు నీటి సమస్య,తొలకరి లో మొక్కలు నాటే ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. రైతులకు విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడం పై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కలిగించాలన్నారు. అంతకు ముందు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ... గత పది సంవత్సరాలు ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేయవచ్చని అన్నారు. ఉమ్మడి జిల్లాలో 20 మున్సిపాలిటీలు ఉన్నందున రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం అమలు చేసిన మిషన్ భగీరథ పథకంలో నాణ్యతా లోపాలు ఉన్నాయని, వాటి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యలు తలెత్తిన తరువాత స్పందించడం కాకుండా ముందుగానే నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు--ఉపాధ్యాయుల నిష్పత్తిని పరిశీలించి, ఉపాధ్యాయుల కొరత ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశమని ఆయన అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో ఉన్న ప్రతి అంశానికి సంబంధించి సరైన ప్రచారం నిర్వహించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి నివేదికలో పేర్కొన్న పది థీములు మంచి అంశాలే అని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు జరిపితే కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు. ఈ నెల 12వ తేదీన నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమం మంచి కార్యక్రమమని ఆయన తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ప్రజాప్రతినిధులకు పరిపాలనా విధానాలపై సరైన అవగాహన కలిగి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడుతుందని పేర్కొన్నారు. మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించి భాగస్వామ్యం కల్పించాలని అధికారులను కోరారు. అలాగే ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభల ద్వారా ప్రభుత్వ పథకాల ద్వారా ఎంతమంది లబ్ధి పొందారు, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల సమస్యలు వంటి అంశాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఏ పథకం అమలు చేసినా అది ఎమ్మెల్యేల అవగాహనతోనే అమలు చేయాలని, తద్వారా తమ సూచనలు ఇవ్వడం, అవసరమైతే ప్రజల అభిప్రాయాల ఆధారంగా సవరణలు చేయడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే సీజీజీ (జ++) మొబైల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి నివేదికను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా సరైన సమాచారంతో అమలు చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్యం, మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. అయితే గ్రామాల్లో కొన్ని చిన్న సమస్యలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కొన్ని ఇళ్లు నా2, నా3 రిజెక్షన్ల కారణంగా నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు ఈ అంశాన్ని సమీక్షించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. రోడ్డు భద్రత విషయాన్ని ప్రస్తావిస్తూ ఆటోరిక్షాల్లో అధికంగా ప్రయాణికులను ఎక్కించడంవల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అందువల్ల ఆర్టీఏ అధికారులు ఆటోరిక్షాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ఓవర్‌లోడింగ్‌ను నివారించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.


## నేరేడుచర్లలో ప్రజా పాలన -ప్రగతి పాలన ప్రణాళిక ప్రతిజ్ఞ ర్యాలీ కార్యక్రమం



ప్రజా దర్బార్ .నేరేడుచర్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వశీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన -ప్రగతి పాలన ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా 99 రోజుల కార్యాచరణ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయం నేరేడుచర్ల నుండి మెయిన్ రోడ్డు జంక్షన్ వరకు ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమ ర్యాలీ నిర్వహించి మెయిన్ రోడ్ జంక్షన్ నందు ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు ,ప్రజల చేత ప్రతిష్టాత్మకంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిన్నబోయిన నాగరాజు మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, వైస్ ఛైర్మన్ నూకల సందీప్ రెడ్డి , మరియు కౌన్సిల్ సభ్యులు, 14 వార్డు బొలిశెట్టి లక్ష్మయ్య, 5 వార్డ్ నన్నేపంగ శ్రీనివాస్, 7 వార్డు వాస జ్యోతి, 9 వార్డు ఇశీజమూరు శ్రీకాంత్, 10 వార్డ్ ఇశీజమూరు వెంకటమ్మ,12 వార్డు షేక్ షాహిన్ 13 వార్డు.ఏ .విజయలక్ష్మి నేరేడుచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ ,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి , మరియు మున్సిపల్ కార్యాలయం ప్రజా ప్రతినిధులు సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రొడెన్షియల్ బ్యాంక్ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతి

అల్వాల్, మార్చి 6 (ప్రజాదర్బార్) : ప్రొడెన్షియల్ బ్యాంక్ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. శుక్రవారం బోయినపల్లిలోని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కాలనీలో నివసిస్తున్న యువత, వృద్ధులు ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వారు విజ్ఞప్తి చేశారు. నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, విజయశేఖర్, కాలనీ కార్యదర్శి కృష్ణ కుమార్, ఖజాంచి రమేష్ బాబు, పాల్గొన్నారు.



# కోదాడ,హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలోని రహదారులకు మహర్దశ

## - 49 కిలో మీటర్ల సింగిల్ రహదారులకు డబుల్ రోడ్ల ఏర్పాటుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్
## - రూ 130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
## - ఫలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల కృషి

**కోదాడ,మార్చి06(ప్రజాదర్బార్):**కోదాడ,హుజూర్నగర్ నియోజక వర్గాల రహదారులకు మహర్దశ పట్టింది. సింగిల్ రహదారులుగా ఉన్న 49 కిలో మీటర్ల రహదారిని డబుల్ రోడ్లుగా చేసేందుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు పట్టుబట్టి సింగిల్ లైన్ రోడ్లను ను డబుల్ లైన్ రోడ్లు గా మార్చేందుకు చేసిన కృషి ఫలించింది. ఇందుకు గాను పాలనా పరమైన అనుమతులతో పాటు ప్రభుత్వం ఏక కాలంలో మేజర్ డిస్ట్రిక్ రోడ్ ప్లాన్ కింద 130 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వివరాలలోకి వెలితేహుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో రూ.62 కోట్లతో 26.50 కిలోమీటర్ల ల పొడవున డబల్ రోడ్డు మంజూరు పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా ఈ నియోజకవర్గంలో 15 గ్రామాలకు ప్రయాణ సౌకర్యం సులువుగా మారనుంది. అదేవిధంగా కోదాడ నియోజకవర్గ పరిధిలో రూ.68 కోట్లతో 22.60 కిలోమీటర్ల పొడవున డబల్ రోడ్డు ఏర్పాటుకు పాలనాపరమైన అనుమతులు లభించాయి.తద్వారా నియోజకవర్గంలోని 9 గ్రామాలకు రాక పోకలు సులువు కానున్నాయి.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజురనగర్, కోదాడ నియోజకవర్గాల పరిధి లోని సుమారు 49.10 కిలోమీటర్లల మేర సింగిల్ లైన్ రోడ్డును డబల్ లైన్ రోడ్డుగా మార్చేందుకు మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్ ప్లాన్ నిధుల ద్వారా రూ.130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నుండి మార్చి 5 న ఉత్తర్వులు జారీ చేసింది.హుజూర్ నగర్ నియోజకవర్గంలో రూ.32 కోట్లతో చింతలపాలెం నుండి కిస్టాపురం వరకు 9.20 కిలోమీటర్లల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో చింతలపాలెం, శోభనాద్రిగూడెం, అడ్లూరు, తమ్మారం, కొత్తూరు, కిస్టాపురం గ్రామ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. అదేవిధంగా రామలక్ష్మీపురం నుండి హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు వరకు 3.80 కిలోమీటర్లల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో రామలక్ష్మీపురం, యర్రారం , హుజూర్ నగర్ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.రూ.30 కోట్లతో అమరవరం నుండి కొత్త తండ వరకు 5.50 కిలోమీటర్ల ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో అమరవరం, అంజలిపురం తండ, కొత్తతండ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. గుడుగుంట్ల పాలెం నుండి ఎల్లాపురం వరకు 8.00 కిలోమీటర్ల ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో గుడుగుంట్ల పాలెం, ముసిఒడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాల ప్రజలకు లబ్ధి



చేకూరుతుంది.కోదాడ నియోజకవర్గం పరిధిలో రూ.30 కోట్లతో కోదాడ నుండి అనంతగిరి వరకు 6.60 కిలోమీటర్ల మేర ఏడు మీటర్ల నుండి పది మీటర్ల మేర వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో కోదాడ, ఖానాపురం, అనంతగిరి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.రూ.24 కోట్లతో ఎన్ హెచ్ 9 నుండి నేలమర్రి వరకు 10.00 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో తాడ్వాయి తండ, తాడ్వాయి, వెంకట్రాంపురం, నేలమర్రి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.అదే విదంగా రూ.14 కోట్లతో కాపుగల్లు నుండి దోరకుంట వరకు 6.00 ఖవీల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో కాపుగల్లు, దోరకుంట ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.ఇదే విషయమై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబందిత అధికారులతో మాట్లాడుతూ తక్షణమే టెండర్లు పిలిచి యుద్ద ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు.

## వన్యప్రాణి సంరక్షణ పై అవగాహన



దండేపల్లి, మార్చి 6(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం పాతమామిడిపల్లి,కర్ణపేట గ్రామాలలో వన్యప్రాణి సంరక్షణ, అడవి అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వన్యప్రాణి సంరక్షణ చట్టం, టిఎఫ్ ప్యాక్ట్ గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓడబ్ల్యుఎల్ఎస్, ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.ఫోటో రైటప్ : ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ సిబ్బంది.

## మల్లూరులో ముగిసిన అఖండ హరినామ సప్తహా



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 6, ప్రజా దర్బార్:నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో అఖండ హరినామ సప్తహా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. గ్రామంలో వారం రోజులుగా నిర్వహించిన అఖండ హరినామ సప్తహ కార్యక్రమం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ను గ్రామస్తులు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాపండరి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## స్వయంభు రేపాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల, మార్చి 06(ప్రజాదర్బార్)మునగాల మండలం రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న పావనమైన జాతర మహోత్సవాలు గత పది రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మికోత్సాహంతో కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవాల చివరి దినమైన శుక్రవారం వసంతోత్సవ మహోత్సవం ( గాందోలి) సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో నిండిపోయి, భక్తి పరవశ వాతావరణం అలుముకుంది. ఈ పవిత్ర సందర్భంలో కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వామివారి దివ్య సన్నిధికి విచ్చేసి, పరమ భక్తి భావంతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారి పాదసేవను ఆచరించి దివ్య అనుగ్రహం, కృపాకటాక్షాలు పొందారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్లయ్య యాదవ్ కి గజమాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. మహిళలు తిలకం దిద్ది స్వాగతం పలికారు. మల్లన్న అభిమానులు, యువకులు మల్లన్న, మల్లన్న అంటూ జాతరలో వసంతోత్సవం సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా పుణ్యప్రదమైన మహా అన్నదాన సేవా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. స్వామివారి ప్రసాదంగా భావించి భక్తజనులకు భక్తి భావంతో అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మహిమ అపారమైందని, ఈ



దివ్య క్షేత్రాన్ని దర్శించిన ప్రతి భక్తులపై స్వామివారి దివ్య అనుగ్రహం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. భక్తులందరికీ స్వామివారిశాంతి, సౌభాగ్యం, క్షేమం కలగాలని ఆకాంక్షించారు.ఈ మహోత్సవ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనంచేసుకొని భక్తుల కుటుంబాల సౌఖ్యం, సమృద్ధి, ఐశ్వర్యం కోసం పూజలు నిర్వహించామని తెలిపారు. స్వామివారి దివ్య కృపాకటాక్షాలు సమస్త భక్తజనులపై నిత్యం ప్రసన్నంగా ఉండాలని మనసారా ప్రార్థించారు. ఆలయం అంతా భక్తులతో జై లక్ష్మీనరసింహస్వామి జై అంటూ నినాదించారు. ఈ కార్యక్రమంలో రేపాల సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, పల్లి ఆదిరెడ్డి,సారిక పెద్ద రామయ్య, గుండు దేవదాసు, గుండు హనుమంతు, పోనుగోటి రంగా, మొగిలిచర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ రుచుల రాజు పిస్తా హౌజ్ మటన్ హలీం

### రంజాన్ మాసంలో పిస్తా హౌజ్ హలీం సందడి రోజుకు 25 టన్నుల మటన్ హలీం తయారీ హైదరాబాద్



- పిస్తా హౌజ్ యజమాని మొహమ్మద్ అబ్దుల్ మాజీద్




రాజేంద్రనగర్ మార్చి 06(ప్రజాదర్బార్)రంజాన్ సీజన్ ప్రారంభమయ్యే సరికి హైదరాబాద్ నగరంలో హలీం రుచి మరోసారి సందడి చేస్తోంది. నగరంలో హలీం తయారీలో ప్రత్యేక గుర్తింపు పొందిన పిస్తా హౌజ్ తన ప్రత్యేక మటన్ హలీంతో భోజన ప్రియులను ఆకట్టుకుంట ోంది.సంప్రదాయ పద్ధతులు,నాణ్యమైన పదార్థాలు, సువాసన మసాలాలతో సిద్ధమయ్యే ఈ హలీం నగర ప్రజల మన్ననలు పొందుతోంది.పిస్తా హౌజ్ యజమాని మొహమ్మద్ అబ్దుల్ మాజీద్ మాట్లాడుతూ..హలీం తయారీలో అత్యుత్తమ నాణ్యత కలిగిన పదార్థాలను మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు.ఖాజు,బాదం,పిస్తా,వంటి డ్రైఫ్రూట్స్ బాస్మతి బియ్యం, ఓట్స్,రవ్వ,మినపపప్పు, శనగపప్పు,కందిపప్పు వంటి దినుసులను ఉపయోగిస్తున్నామని చెప్పారు. అలాగే కొత్తిమీర,పుదీనా, పచ్చిమిర్చి,నిమ్మరసం,జింజర్-- గార్లిక్ పేస్ట్, వేయించిన ఉల్లిపాయలు,నెయ్యి వంటి పదార్థాలు హలీంకు ప్రత్యేక రుచిని అందిస్తాయని వివరించారు.అదనంగా జైఫల్, జైయెత్రీ,తోక మిరియాలు, లవంగాలు,జీలకర్ర,దాల్చిన చెక్క, సాజీరా,ఈలాచి వంటి సువాసన మసాలాలను సమతుల్యంగా కలిపి హలీం తయారు చేస్తున్నామని తెలిపారు.ఈ ప్రత్యేక మసాలాల మిశ్రమమే పిస్తా హౌజ్ హలీంకు ప్రత్యేక గుర్తింపునిస్తోందన్నారు.ప్రతి రోజు సుమారు రోజుకు 25 టన్నుల మటన్ హలీం తయారు చేసి నగరంలోని 54 బ్రాంచ్లకు సరఫరా చేస్తున్నామని తెలిపారు.హలీం తయారీ నుంచి వినియోగదారుల వరకు చేరే ప్రక్రియలో సుమారు 4 వేల మంది సిబ్బంది పనిచేస్తూ సేవలందిస్తున్నారని చెప్పారు.పారంపర్య రుచి,నాణ్యత,ప్రత్యేక మసాలాల కలయికతో సిద్ధమయ్యే పిస్తా హౌజ్ మటన్ హలీం ప్రతి సంవత్సరం ప్రజల నుంచి మరింత ఆదరణ పొందుతోందని తెలిపారు.ఈ మొత్తం హలీం తయారీ ప్రక్రియ జావీద్,అక్బర్,మరి కొంత మంది సారథ్యంలో నిపుణుల పర్యవేక్షణలో జరుగుతోందని వెల్లడించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి







మాడుగులపల్లి (ప్రజాదర్బార్) మార్చి 6:మాడుగులపల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో శుక్రవారంవ్యక్తి ఉరి వేసుకొని చనిపోయిన ఘటన చోటుచేసుకుంది. మాడుగులపల్లి ఎస్సై ఎస్. కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం కుక్కడం గ్రామానికి చెందిన ఆవుల మల్లేష్ తండ్రి జానయ్య వయసు 41 సంవత్సరాలు గత కొంతకాలంగా తాగుడుకు బానిసై ఏమి పని చేయకుండా చీటికిమాటికి భార్యతో గొడవపడుతూ ,గురువారం భార్య శైలజ ను కొట్టగా ఆమె గురువారం తల్లి గారి ఇల్లు అయినా ఎల్లమ్మ గూడెం వెళ్లిపోగా ఇంట్లో ఎవరూ లేనిది అదనుగా చేసుకుని రాత్రి సమయంలో తన ఇంట్లో ఉన్న ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.శుక్రవారం ఉదయం తన తమ్ముడు అయినా ఆవుల వెంకన్న చూడగా ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయాడనీ తెలిపారు.భార్య శైలజ ఇచ్చిన ఫిర్యాదుపై మాడుగులపల్లి ఎస్సై ఎస్ కృష్ణయ్య దర్యాప్తు చేపట్టి మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి అంతిమ సంస్కారాల నిమిత్తం వారి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.మృతునికి ఇంటర్ చదువుతున్న ఒక కూతురు సంతానం.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి



చౌటుప్పల్ మార్చ్ 6 (ప్రజా దర్బార్ ) ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 100కేవి ట్రాన్స్ ఫార్మర్ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వి నర్సింహ్మ మాట్లాడుతూ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూముల వద్ద 63కేవి ట్రాన్స్ ఫార్మర్ లోవోల్టేజి సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లానన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి, నూతన 100కేవి ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయించారన్నారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో రైతులకు లో వోల్టేజ్ సమస్య పరిష్కారంతోపాటు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, రైతులు బత్తుల శ్రీహరి, ఐతరాజు సత్తయ్య, ఊదరి శంకర్, ఐతరాజు శ్రీనివాస్, రాచకొండ కృష్ణయ్య, కొంతం మాధవ రెడ్డి, కొంతం లక్ష్మారెడ్డి, ఐతరాజు శంకర్, పక్కీరు జయలక్ష్మి, కన్నెమోని సుగుణమ్మ, ఐతరాజు బక్కయ్య, కన్నెమోని శ్రీనివాస్, దాసరి శేఖర్, గునుగంటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పండుగగా వార్డు ప్రజలకు విందుభోజనం...



చేవెళ్ల,మార్చి 06(ప్రజాదర్బార్ ): మున్సిపాలిటీ 10వ వార్డు సభ్యుడిగా పెద్దోళ్ళ దయాకర్ ఎన్నికైన సందర్భంగా ఆ వార్డు ప్రజలందరికీ విందు ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పండుగ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో దయాకర్ విజయం సాధించారని ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. అనంతరం నేతలనూ సన్మానించారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, దేవునెరవల్లి గ్రామానికి చెందిన మాణిక్య రెడ్డి, సత్యనారాయణ, సుదర్శన్, జైశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ ఉమ్మడి డివిజన్ లో పరమేశ్వర్ రెడ్డి బస్తీబాట



నాచారం, మార్చి 6( ప్రజాదర్బార్) : ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా చెప్పారు. కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర రెడ్డి బస్తీబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మల్లాపూర్ ఉమ్మడి డివిజన్, శక్తిసాయి నగర్ డివిజన్ లలోని బ్రహ్మపురి కాలనీ, జె ఎన్ ఎన్ యూ ఆర్ ఎం కాలనీ, చండియా నగర్, తదితర కాలనీలలో పర్యటించి నేరుగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాగునీరు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సమస్యలను పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. పై సమస్యలతో పాటు డ్రైనేజీ, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. బస్తీలలో పర్యటించి క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా పరమేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ,మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి ధన్ పాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీత రామ్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ , ఎస్ వి కిట్టు, బెల్లం గట్టియ్య , దంతురి రాజు గౌడ్, కోయగూర బాలరాజ్, మక్తల బాలరాజ్, సురేష్ బెల్లం శ్రీను, జెమిలా బేగం, మధుసూదన్ రెడ్డి, సద్గుణ, జానీ భాయ్, శ్రీనివాస్, రాజేష్, శ్రీకాంత్ రెడ్డి, ఫిరోజ్, శైలజ, విజయ్ చారి, ఉపేందర్, సాయి, టిల్లు, సాయి జయంత్, మని నాయకులు మరియు బ్రహ్మపూర్ణి కాలనీ, చెండియా నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మానసా హిల్స్ క్రషర్ క్వారీలపై ఆరోపణలు నిరాధారం

## - రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు సంబంధం లేదని స్పష్టం




**రాజేంద్రనగర్ మార్చి 06 (ప్రజాదర్బార్)**రాజేంద్రనగర్ మండలంలోని మానసా హిల్స్ ప్రాంతంలో జరుగుతున్న క్రషర్ కార్యకలాపాలతో రాఘవ కన్స్ట్రక్షన్స్ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని ఆ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ.మానసా హిల్స్ ప్రాంతంలో అనుమతులు లేకుండా పొంగులేటి ప్రసాద్ రెడ్డికి చెందిన రాఘవ కన్స్ట్రక్షన్స్ కంపెనీ క్వారీలు నిర్వహిస్తోందని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని ఖండించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గానీ,రాఘవ కన్స్ట్రక్షన్స్ సంస్థకు గానీ ఈ క్రషర్ కార్యకలాపాలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కేవలం వ్యక్తిగత,రాజకీయ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి బిఆర్ఎస్ నేతలు ఈ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. 2022 --23లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే బుద్వేల్ ప్రాంతంలో సుమారు 100 ఎకరాల భూమిని హెచ్ఎండిఏ వేలం వేసిందని తెలిపారు. ఆ భూమిలో లేఅవుట్ అభివృద్ధి పనుల కాంట్రాక్టును హెచ్ఎండిఏ ఎన్‌సీసీ లిమిటెడ్ కంపెనీకి అప్పగించిందని చెప్పారు. లేఅవుట్ పనుల సమయంలో వెలువడిన రాళ్లను కోత్వాల్ గూడ ప్రాంతంలో డంప్ చేశారని,ప్రస్తుతం అదే డంప్ చేసిన రాళ్లను క్రషింగ్ చేస్తున్నారని తెలిపారు. దీనిని కొత్తగా క్వారీలు తవ్వుతున్నట్లు ఆరోపించడం సరైంది కాదన్నారు. ఎన్‌సీసీ లిమిటెడ్ సంస్థ డీకేఆర్ అనే కంపెనీ ద్వారా ఆ రాళ్లను క్రషింగ్ చేసి హెచ్ఎండిఏ బుద్వేల్ ప్రాజెక్టులో రోడ్డు పనులకు వినియోగిస్తోందని వివరించారు. అదే విధంగా తిరుమల మెటల్ ఇండస్ట్రీ సంస్థ క్రష్ చేసిన మెటీరియల్‌ను రాఘవ కన్స్ట్రక్షన్స్ తమ రోడ్డు పనుల కోసం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎలాంటి బ్లాస్టింగ్ లేదా మైనింగ్ జరగలేదని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా తమ కంపెనీ ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఆరోపణలు చేస్తే న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మంత్రిపై అసత్య ప్రచారాలు మానుకోవాలి:కాంగ్రెస్ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బిఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలని పలువురు కాంగ్రెస్ నేతలు సూచించారు. శుక్రవారం శంషాబాద్ పరిధిలోని కోత్వాల్ గూడ ప్రాంతాన్ని నర్కూడ సర్పంచ్ శేఖర్ యాదవ్,జల్ పల్లి నరేందర్,సంజయ్ యాదవ్, ప్రవీణ్ (బిట్టు)ఇతర కాంగ్రెస్ నేతలు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ...బిఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హరీష్ రావు,కెటిఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,




దాసోజు శ్రావణ్,కార్తీక్ రెడ్డి తదితరులు ఈ ప్రాంతాన్ని సందర్శించి అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. వాస్తవానికి ఇక్కడ ఎలాంటి బ్లాస్టింగ్ జరగడం లేదని,కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం గందరగోళం సృష్టించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని,బిఆర్ఎస్ లాగా దోపిడీ రాజకీయాలు చేయదని అన్నారు. మంత్రులు,ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.




# మీర్జాపూర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**హుస్నాబాద్ మార్చి 6 ప్రజాదర్బార్**హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ వి.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటికల రాజమణి, చీరాల స్వరూప,తంగలపల్లి లచ్చవ్వ, పొన్నబోయిన రాజేశ్వరి, పోనగంటి మంగ,శివ నాధుని శ్రీవాణి, తాటిపల్లి రవీందర్ రెడ్డి లకు ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూపాయలు 1 లక్ష 116 లను అందజేశారు. కళ్యాణ లక్ష్మి గ్రామ లబ్ధిదారులకు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ కు గ్రామ ప్రజలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు,డైరెక్టర్ బి. శ్రీనివాస్, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు పోలు సంపత్, కాంగ్రెస్ నాయకులు వెన్న రాజు, హరీష్ , వార్డు సభ్యులు రాజు, తిరుపతి గ్రామ కర్యదర్శి ప్రసాద్, జిపిఓ రాజు, మండల రెవెన్యూ అధికారులు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో ప్రారంభమైన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**హాలియా (ప్రతినిధి) మార్చి 06(ప్రజాదర్బార్):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణ కార్యక్రమం హాలియా మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి , వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ అల్లా శ్రీనివాస్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 1వ వార్డు పరిధిలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్.పి లు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పట్టణ అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం సూచించిన పలు ముఖ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా క్రింది అంశాలపై విస్తృత కార్యక్రమాలు చేపట్టబడతాయని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్టణంలోని అన్ని వార్డుల్లో నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం. ప్లాస్టిక్ నియంత్రణ: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై కఠిన చర్యలు తీసుకోవడం మరియు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. చెత్త వర్గీకరణ: తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియను వేగవంతం చేయడం. మౌలిక సదుపాయాల అభివృద్ధి: డ్రైనేజీల పూడికతీత, కాలువల శుభ్రత పట్టణ శుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక మార్చి 3 నుండి 12 వరకు కొనసాగుతుందని, ఈ నిర్ణీత కాలంలో హాలియా పట్టణాన్ని ఆదర్శవంతమైన పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ లు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా భాగస్వాములై మున్సిపాలిటీకి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ఆర్.పి లు, మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# గోధుమవాగుపై 'విష' వలయం

## - సింగరేణి గడ్డపై కాలుష్య కోరలు!

**కొత్తగూడెం మార్చి 6 ప్రజా దర్బార్:**సింగరేణి ప్రధాన కార్యాలయానికి కూతవేటు దూరంలోనే నిబంధనలు 'బూడిద' అవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం సామాన్యుల ప్రాణాల మీదకు తెస్తోంది. మున్సిపల్ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి నిద్రమత్తులో ఉండటంతో.. అటు సింగరేణి కార్మికులు, ఇటు వాహనదారులు విషవాయువుల నడుమ నరకయాతన అనుభవిస్తున్నారు. నిజానికి చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించాల్సింది పోయి, సింగరేణి కార్మికులు నివసించే గృహ సముదాయాల పక్కనే యథేచ్ఛగా కుమ్మరిస్తున్నారు. అక్కడితో ఆగకుండా, సాయంత్రం వేళ ఆ చెత్త కుప్పలకు నిప్పంటించి వెళుతుండటంతో ఆ ప్రాంతమంతా పొగచూరిన 'గ్యాస్ ఛాంబర్'గా మారుతోంది. కార్మికుల కుటుంబాలు ఇంట్లో ఉండలేక, బయటకు రాలేక ఊపిరాడక విలవిలలాడుతున్నాయి. విజయవాడ - భద్రాచలం ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారుల పరిస్థితి మరీ ఘోరం. గోధుమ వాగు వంతెనపై వెళ్తున్నప్పుడు ఈ పొగ కమ్మేయడంతో: కంటిచూపు మందగించి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు పొంచి ఉన్నాయి. శ్వాసకోశ ఇబ్బందులు దట్టమైన పొగ కారణంగా ఊపిరి తీసుకోవడం గగనంగా మారుతోంది. ఆక్సిజన్



కరువు వాతావరణంలో ప్రాణవాయువు శాతం పడిపోయి, క్షణకాలం ఊపిరి ఆగిపోయినంత భయానక వాతావరణం నెలకొంటోంది. కాలుష్య నియంత్రణ మండలి.. ఉన్నట్టా? లేనట్టా? ఇంత బహిరంగంగా పర్యావరణ చట్టాలు ఉల్లంఘించబడుతున్నా, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ప్రజలు మండిపడుతున్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయానికి ఇంత దగ్గరలో అరాచకం జరుగుతున్నా పట్టించుకోరా? ప్రజల ప్రాణాలంటే వీరికి అంత చులకనా?" అని స్థానికులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గృహ సముదాయాల వద్ద చెత్తను తగులబెట్టే చర్యలను ఆపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తీదేడు శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలి

## - అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం
## - శివ పార్వతుల కళ్యాణం విజయవంతం చేసిన ప్రత్యేక ధన్యవాదాలు

**చింతపల్లి మార్చ్ 06( ప్రజా దర్బార్)**ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గుట్ట పైన నిర్వాహకులు అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆమె అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని అన్నారు. ఈ గుట్టపై శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం శివుడు,భవానీల కూడిన ప్రసిద్ధ శైవ క్షేత్రం అన్నారు. శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద



శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం విజయవంతం చేసిన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్,గ్రామ పాలక వర్గం,గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తరుపున దామోదర్ కుటుంబానికి ఎమ్మెల్యే 5 లక్షల ఆర్ధిక సాయం

**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** డిసెంబర్ 5 తారీకున జీడిమెట్లలో గుండెపోటుతో సీనియర్ వీడియో జర్నలిస్ట్ దామోదర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దామోదర్ కుటుంబానికి అండగా వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించిన విషయం తెలిసిందే. దామోదర్ కి గుండెపోటు వచ్చిన రోజున బిఆర్ఎస్ పార్టీ తరపున ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యేలు కృష్ణారావు, వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దగ్గర ఉండి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఈ సందర్భంలో చనిపోయిన రోజున అంతక్రియల నిమిత్తం లక్ష రూపాయలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేసి దామోదర్ కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శుక్రవారం దామోదర్ ఇంటికి వెళ్ళి వారి కుటుంబానికి



కేటీఆర్ తరుపున ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందించారు.

# వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

**ప్రజా దర్బార్/ తిరుమలగిరి మార్చి 6** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసు సిబ్బంది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు దూరంగా ఉంటూ డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని వాహనదారులకు అవగాహన కల్పించారు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు అతివేగంగా డ్రైవింగ్ చేయడం మూలంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ఆయన చెప్పారు ఇప్పటికైనా వాహనదారులు అతివేగాన్ని మానుకొని ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు అలాగే తల్లిదండ్రులు



మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరం అని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజను

## - మహిళా దినోత్సవానికి ఆహ్వానించిన బండి రమేష్

**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ నందు గల హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగు భారీ కార్యక్రమానికి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజనను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి వెళ్లి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శుక్రవారం హైటెక్స్ లోని సైబరాబాద్ మున్సిపల్ కార్యాలయంలోకమిషనర్ శ్రీజను మర్యాదపూర్వకంగా కలిసి మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెకు పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. స్థానిక సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాల్సిందిగా కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో సత్యం శ్రీరంగం , గాలి బాలాజీ, తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గొట్టిముక్కల



వెంకటేశ్వరరావు , కృష్ణ రాజ్ పుత్, రంగమోహన్ , మస్తాన్ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఈనెల 13న పోలింగ్

**చేవెళ్ల, మార్చి 06(ప్రజాదర్బార్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఈ నెల 13న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి బంగి శ్రీనివాసులు శనివారం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. అధ్యక్ష పదవికి పోటీ చేయదలచిన న్యాయవాదులు కోర్టు సమీపంలోని బార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించుకోవాలని ఆయన సూచించారు. నామినేషన్ల పరిశీలన అనంతరం తుది అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని



తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# భాజపా శ్రేణులు ప్రజాసేవకే అంకితం అవ్వాలి

## - ఎంపీ ఈటల రాజేందర్



**నిజామాబాద్ మార్చ్ 06: ప్రజాదర్బార్ ప్రతినిధి:** భాజపా శ్రేణులు ప్రజాసేవకే అంకితమవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు సన్మాన కార్యక్రమాన్ని నగర శివారులోని కమ్మ సంఘంలో ఏర్పాటు చేశారు. గెలుపు గర్వంతో కాకుండా ప్రజాసేవకే అంకితమవ్వాలని అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు సన్మాన కార్యక్రమాన్ని నగర శివారులోని కమ్మ సంఘంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల హాజరై మాట్లాడారు.ఇద్దరం కలిసి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొస్తాం.. ఎంపీ అర్వింద్‌హుందా రాజకీయాలు ఇందూరు పార్లమెంట్ను చూసి నేర్చుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. తెలంగాణ మొత్తంలో నిజామా బాద్లోనే అత్యధిక కార్పొరేటర్ కౌన్సిలర్ సీట్లు బీజేపీ గెలిచిందని స్పష్టం చేశారు. తాము ఎవరిని కొనుక్కొని రాజకీయాలు చేయమన్నారు. హిందువులలో అత్యధిక కార్పోరేటర్ సీట్లను తాము గెలిచామని, మిగిలిన వాటిని కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కై మేయర్ సీటును కైవసం చేసుకుందన్నారు. అంతేకానీ ప్రజల ఆశీర్వాదంతో మేయర్ సీటును అందుకోలేదన్నారు. తాము ప్రజాస్వామ్య బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. గతంలో బీఆర్ఎస్ కూడా ఇలాగే చేసిందని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో కూడా రోజులను తగ్గించడం, ప్రశ్నించే వారిని అణగదొక్కడం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ బీజేపీ తన సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోను రాష్ట్రంలోనే ఇందూరు పార్లమెంటు పరిధిలో అత్యధిక ఎమ్మెల్యేలను గెలిపిస్తానని తెలిపారు.

**హుందాగా ఉండడం ఈటలతోనే సాధ్యం..**

తెలంగాణ వ్యాప్తంగా హుందాగా ఉండే నాయకుల్లో ఎంపీ ఈటల రాజేందర్ ఒకడని కొనియాడారు. అందుకే కార్పొరేటర్ల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించామని పేర్కొన్నారు. ఎంపీ ఏదైనా మాట్లాడితే కచ్చితంగా చేసి తీరుతారని దానికి ఒక అర్థం ఉ ంటుందని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకొని జిల్లా పరిషత్ ఛైర్మన్ కైవసం చేసుకుంటామన్నారు.మరో ఎక్స్ అఫీషియో ఓటు బీజేపీకి వస్తుందని అలాగే మరో ఎమ్మెల్సీ స్థానం కూడా ఖాళీ అవుతుందని అది కూడా బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. దీంతో ఎక్స్ అఫీషియల్ సభ్యుల సంఖ్య కాంగ్రెస్ కంటే తమకే ఎక్కువగా పెరుగుతుందని చెప్పారు. అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యే ను కూడా గెలిపించుకోవాలని, ఈ లెక్కతో మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం గెలుపొందిన కార్పోరేటర్లు కౌన్సిలర్లు ప్రజలతో మమేకం అవ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిత్యం అభివృద్ధి కోసం ఆలోచన చేయాలని దీంతో ప్రజల చేయూత ఎప్పటికీ ఉంటుందన్నారు. అలాగే రాజకీయ భవిష్యత్తు కూడా మెండుగా ఉంటుందన్నారు. తాను నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి తీసుకొస్తానన్నారు.అనంతరం నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో గెలుపొందిన కౌన్సిలర్లు కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, జిల్లా ప్రబారి కాంతారావు, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 06(ప్రజాదర్బార్)**తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలోని కూరెళ్ళ పద్మ అశోక్ గౌడ్ నాగాయపల్లి తండలోని ధరావత్ మౌనిక ప్రవీణ్ నాయక్ ల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇచ్చిన ప్రకారం లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు, యాట పొట్టేలును అందజేసినట్లు తెలిపారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలని లక్ష్యంతో ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని అన్నారు. ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,సర్పంచులు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ ,గుండ సిద్దులు, భూక్య రాజారాం నాయక్ , కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ ,గుగులోతు ధూప్ సింగ్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పనిగట్ల సుదర్శన్ గౌడ్ హౌసింగ్ ఏఈ నరేష్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వయో వృద్ధుల సంక్షేమానికే డే కేర్ సెంటర్...

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..

## ఎంపీ మాధవనేని రఘునందన్ రావు....



**మెదక్ ప్రతినిధి.,.....మార్చి 6:( ప్రజా దర్బార్ )**మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందనరావుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ .. తన సొంత నిధులతో బ్యాటరీ వెహికల్ ను అందిస్తామన్నారు.ఈ డే కేర్ సెంటర్ ద్వారా మెదక్ జిల్లాలోని వయోవృద్ధులు వారి యొక్క కాలక్షేపం కొరకు వయోవృద్ధులు అడుకునే ఆట సామగ్రి, మరియు వార్తా పత్రికలు,




పుస్తకాలు, అలాగే వారికి సరదాగా వంట చేసుకుని తినడానికి వంట సామగ్రి కూడా అందుబాటులో ఉంటుందని, వయోవృద్ధులు వారి శేష జీవితంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటన్నిటిని వదిలి ఈ డే కేర్ సెంటర్ లో అందరు వయోవృద్ధుల తో సంతోషంగా ఉండవచ్చని వారు తెలియజేశారు. ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ.. వయో వృద్ధుల సంక్షేమానికే అధికారులందరూ పని చేయాలన్నారు.ఈ డే కేర్ కేంద్రాన్ని సేవాసంఘం స్వచ్ఛంద సంస్థ వారిచే మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమలోమెదక్ మున్సిపల్ చైర్పర్సన్ కానుగుల రాధిక , మెదక్ మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ దొంతి నరేష్ గౌడ్ , సేవాసంఘం స్వచ్ఛంద సంస్థ నుండి సతీష్ , శ్రీధర్ డిసబుల్ సెక్షన్ అధికారి జింక రవీందర్ మెదక్ జిల్లాలోని వయోవృద్ధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్జీవోఎస్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిపాలన కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి, 06 మార్చి,( ప్రజా దర్బార్ ప్రతినిధి )** :ఎన్జీవోఎస్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిపాలన కార్యాల యంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మహి ళా కర్మికు ల ఆత్మీయ సత్కార కార్యక్రమానికి జిల్లా పరిపాల కుడు ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని, దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అదనపు పరిపాలకుడు విక్టర్ మధు మోహన్‌లు హాజరయ్యారు.జిల్లా పరిపాలకుడు ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, మహిళలు ప్రతి క్షేత్రంలో అసాధారణ ప్రతిభ చూపిస్తూ సమాజ పురోగతికి కీలక భాగస్వాము లుగా ఉన్నారని, వారి సాధికార తే సమాజ పునా ది అని చెప్పారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి, భద్రత, విద్య, ఆర్థిక స్వావలంబన కోసం అనేక సంక్షేమ చర్యలు చేప ట్టిందని,ఈ అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, మహిళా కర్మికులు పరిపాలనా కార్యాలయాల్లో, సమాజంలో సమాన అవకాశాల తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సంద ర్భంగా మహిళా



కర్మికులను ఘనంగా సత్కరిం చారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంఘం నాయకులు నరాల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్కా నాగరాజు, సహాధ్యక్షులు చక్రధర్, కేంద్ర సంఘం బాధ్యులు శివకుమార్, ఉ పాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, పోచ య్య, రాజేశ్వర్, సహాయక కార్యదర్శులు రాజమ ణి, సంతోష్, మహేష్, రాజిరెడ్డి, ప్రవీణ్, దత్తాద్రి, జిల్లా–తాలూక కార్యవర్గ సభ్యులు, పరిపాలనా కార్యాలయ కర్మికులు, కళాకారులు, మహిళా కర్మికులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హసన్ పర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం..

## - ఇద్దరు విద్యార్థుల మీది నుండి బారి టిప్పర్ ఎక్కడంతో అక్కడికక్కడే మృతి

**హసన్ పర్తి ప్రజాదర్బార్ మార్చి6:**హసన్ పర్తి లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.బారి టిప్పర్ ఇద్దరూ విద్యార్థుల పై నుండి వెళ్లడం తో మృతదేహాలు నుజ్జు నుజ్జు అయి విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం హసన్పర్తి పెద్ద చెరువు సమీపంలోనీ పెట్రోల్ బంక్ వద్ద చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు పోలీసులు అందించిన సమాచారం మేరకు ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ మూడవ సంవత్సరం చదువుతున్న అకుతోట సుప్రతిక(20) షేక్ జునాయిడ్ అక్రమ్(21) విద్యార్థులు పరీక్షలు రాసినా అనంతరం ద్విచక్ర వాహనంపై కళాశాల నుండి హనుమకొండ వైపు వస్తుండగా వారు ప్రయాణిస్తున్న స్కూటీ అదుపు తప్పి పడిపోయింది. అదే సమయంలో వారి వెనకాలే వస్తున్న బారి టిప్పర్ లారీ వారి పై నుండి వెళ్లడంతో ఇద్దరు అక్కడికి అక్కడే చనిపోయారు. చనిపోయిన అక్రమ్ ది ఉమ్మడి వరంగల్ జిల్లా



మంగపేట మండలం రాజుపేట గ్రామం కాగా, మృతురాలు సుప్రతికాది వరంగల్ పట్టణంలోని ఎల్లమ్మ బజారుగా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న హసన్పర్తి సీఐ చేరాలు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

# పెంచికల్ పేట్ మండల కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమం



**పెంచికల్ పేట్, మార్చి 6(ప్రజాదర్బార్ ):** పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు ఎస్సి వాడ వద్ద పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ పాల్గొని, ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త, ఇతర నాశనం చేయదగిన పదార్థాలను తొలగించాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు జారీ చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఆయన అనంతరం, స్థానిక



నర్సరీ, పాఠశాలలో నిర్మిస్తున్న కిచెన్ షెడ్ మరియు కొత్తగా నిర్మిస్తున్న విపో భవనాన్ని పరిశీలించారు. పనుల నాణ్యత, నిర్మాణ పురోగతి మరియు భవిష్యత్ నిర్వహణపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భక్తు రాంచందర్,ఉపసర్పంచ్ అనిల్,పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆసుపత్రి సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి...

# డీఎస్పీ నర్సింగ్ యాదయ్య



**తాండూర్ మార్చి 6 ( ప్రజా దర్బార్)** విద్యార్థులు యువత డ్రగ్స్ బారిన పడకుండా అప్రమత్తగా ఉండాలని డిఎస్పి నర్సింగ్ యాదయ్య అన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట అనే అంశంపై ఇందిరా చౌక్ నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి, అధికారుల మాట్లాడుతూ యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు . డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలను నాశనం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా యువత ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు సంబంధించిన ఏవైనా సమాచారం ఉంటే వెంటనే యాంటీ నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ ఈగల్ ఫోర్స్ సీఐ భాస్కర్ రెడ్డి , ఎక్సైజ్ సీఐ రాణి ,ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక పై అవగాహన సదస్సు




**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 06**: ఇబ్రహీంపట్నం కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం జరిగిన ఉ మ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులకు "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" పై అవగాహన సదస్సులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉ పయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని తెలిపారు.



# వివాహ ప్రధాన కార్యక్రమానికి హాజరైన ఏఐసీసీ సభ్యులు

**ప్రజా దర్బార్ /తిరుమలగిరి మార్చి 6** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలోని ఆర్ వి ఎస్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి సరిత కుమార్తె దీక్షిత వివాహ ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కీర్తిశేషులు టైగర్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు సర్వోత్తమ్ రెడ్డి హాజరై నవవధువును ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ రెడ్డి పాలకుర్తి రాజయ్య రాపాక సోమేశ్ భక్తుల శ్రీనివాస్ మెతుకు నరసింహ తదితర



కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా పాలన (99 ) రోజుల యజ్ఞాన్ని విజయ వంతం చేయాలి

## - జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క (దనసరి అనసూ య )



**కామారెడ్డి, శీ6 మార్చి,( ప్రజాదర్బార్ ప్రతినిధి )** :కామారెడ్డి జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన యజ్ఞాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆదేశించారు. ఇంచార్జి మంత్రి సీతక్క ఆద్వర్యం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం శుక్రవారం ఉమ్మడి జిల్లా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో నిజామాబాద్ కలెక్టరేట్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంత్రి సీతక్క కు ఐ డి ఓ సి చేరుకున్న సందర్భంగా పూల మొక్క అందించి స్వాగతం పలికారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడు తూ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' లో 99 రోజుల పాటు జిల్లా యంత్రాంగం ఒక యజ్ఞం లా చేపట్టి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు యుద్ధప్రాతి పదికన ఆయా శాఖల సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందించాలని అన్నారు. ఈ 99–రోజుల కార్యాచరణ ప్రణాళిక 10 ప్రధాన అంశాలతో (థీమ్స్)1. పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ పరిష్కరణ2. ఆరోగ్యం3. సురక్షితంగా చేరుకోండి (ూతీతీఅజవ –ూశ్రీఅజవ)4. సంక్షేమం5. పిల్లల భద్రత మరియు రక్షణ మరియు డ్రగ్స్ నో6. రైతులు (వ్యవసాయం)7. విద్య8. యువత మరియు క్రీడలు9.మహిళలు10 పర్యావరణంపది థీమ్ ల పై దృష్టి సారించాలని99 రోజుల యాక్షన్ ప్లాన్తయారుచేసి ప్రతి రోజు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను జిల్లా ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంక ల్పంతో జిల్లాలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంను ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రణాళికను అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు గ్రామ స్థాయి నుంచి మండలస్థాయి, జిల్లా స్థాయి. రాష్ట్ర స్థాయి వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమా లను నిర్వహించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ,వచ్చే 99 రోజులు అత్యంత కీలకం అని అన్నారు. ఈ కార్య క్రమాన్ని పక్కాగా అమలు చేసి ఈ 99 రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ తో పాటు అన్ని విభాగాలు, సాంకేతిక సంస్కరణలు తేవాలి పరిపాలనలో



అధునాతన సాంకేతిక నైపుణ్యాలు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పౌరులకు అవసరమైన సేవలన్నింటినీ మరింత సులభతరం చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నుంచే ఆన్ లైన్ ద్వారానే అన్ని సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని ఆఫీసుల్లో పారిశుద్ధ్యం, డ్రైవ్ నిర్వహించాలి. 99 రోజుల కార్య క్రమ పురోగతిని వ్యక్తిగతంగా పరిశీ లిస్తా. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తానని, అధికారుల పనితీరు లోపాలను సహించ నని హెచ్చరించారు. ఐఏఎస్ అధికారులే ప్రభు త్వానికి వెన్నెముక అని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం... అమల్లోకి తెచ్చిన ప్రతి పాలసీ విజయం మీపైనే ఉంటాయన్నారు. యాక్షన్ ప్లాన్99 రోజుల ప్రణాళిక – ముఖ్య తేదీలుమార్చి 12: సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు శిక్షణ గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, మహాలక్ష్మి, రుణమాఫీ లబ్దిదారులు, తదితర వాటిని నిర్వహించాలని అన్నారు. ఏప్రిల్ 2: గ్రామ పంచాయితీ స్థాయిఏప్రిల్ 16: మండల స్థాయిమే 2: నియోజకవర్గ స్థాయిమే 22: జిల్లా స్థాయిజూన్ 2: రాష్ట్ర స్థాయికార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నిర్వహించ తలపెట్టిన అభివృద్ధి పథకాలు అమలు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను శంకు స్థాపనలు, ,గృహ ప్రవేశాలు, తదితర అభివృద్ధి పనులను చేపట్టి జిల్లాను మొదటి దశలో ఉంచా లని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, , అదనపు కలెక్టర్లు విక్టర్, మధు మోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనపై దృష్టి పెట్టాలి, డీఈఓ రమేష్ కుమార్

**ప్రజా దర్బార్ బిజినేపల్లి మార్చ్ 6**ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు తరగతి, సబ్జెక్టు వారీగా కనీస సామర్థ్యాల సాధన నుంచి తరగతి స్థాయి సామర్థ్యాలను సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు తరగతి, సబ్జెక్టు వారీగా కనీస సామర్థ్యాలను సాధించి, తరగతి స్థాయి సామర్థ్యాలను అందుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అంచనా వేసేందుకు జాతీయ స్థాయిలో ఈ నెలలో నిర్వహించే ఎఫ్ఎల్ఎస్ (ఖీశీబఅఝఅశీఝశ్రీ ాఱ్‌వతీఝఎఎ ఖఅఎ చీబఎవతీఝఎఎ ాబతీజవఎ) పరీక్షలకు విద్యార్థులను సమర్థంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం తిమ్మాజీపేట, బిజినపల్లి మండలాల పరిధిలోని చేగుంట, ఎంఆర్సీ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్‌తో కలిసి డీఈఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలలో బోధన విధానం, విద్యార్థుల హాజరు, బోధనా సామగ్రి వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ప్రాథమిక స్థాయి విద్యార్థుల చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షల జవాబు పత్రాలను కూడా పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను విశ్లేషించి, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థిని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని సబ్జెక్టు ఉపాధ్యాయులకు డీఈఓ సూచించారు. పరీక్షల్లో జిల్లా స్థాయిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని, సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు అదనపు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను



ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు

# పెండింగ్ ఫైల్స్ పరిశీలన



**పెంచికల్ పేట్ , మార్చి 6(ప్రజాదర్బార్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ పరిశీలించారు. పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయంలో అన్ని రకాల ఫైళ్లను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. పంచాయితీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రజలకు మరింత సౌకర్యం అందిస్తుందని అధికారులు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## -ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్. ప్రజాదర్బార్ :–జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఇప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. పదవతరగతి విద్యార్థులకు సూచించారు. మహబూబ్ నగర్ నగరం పరిధిలోని ఎదిరలో ఉన్న మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలలో ముడా నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మరియు హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే వారు చదువులో కూడా మెరుగైన ఫలితాలు సాధించగలరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే గారు ఎగ్జామ్ కిట్లు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించడం సులభమని ఆయన చెప్పారు. విద్యార్థులపై వారి తల్లిదండ్రులు ఎంతో నమ్మకం ఉంచుకున్నారని, వారి భవిష్యత్తు బాగుండాలని ఎంతో కష్టపడుతున్నారని గుర్తు చేశారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులై ఉన్నత విద్యలో ముందుకు సాగాలని, తద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు చదువులో ప్రతిభ చూపించి ఐఐఐటీ, ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించేందుకు లక్ష్యంగా పెట్టుకోవాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగిన ఉదాహరణలు ఉన్నాయని, కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్ని ఐనా సాధించగలరని ఆయన అన్నారు. అంతకుముందు ఎదిర గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, నూతన గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదలకు గృహ సదుపాయం కల్పించడం జరుగుతోందని, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. కొత్తగా ఇళ్లు పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మేయర్ గుమాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ బి. లలిత భానుచందర్, నాయకులు మైత్రి యాదయ్య, హన్మంతు, రాములు బచ్చన్న, శ్రీశైలం, చర్ల శ్రీనివాసులు, చంద్రకాంత్, గ్యాస్ అంజి, ఎల్లయ్య పాల్గొన్నారు. అలాగే గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీకాంత్, ఆర్సీఓ శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.







# కేజీబివిలో వైద్య శిబిరం



**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 06(ప్రజాదర్బార్)**తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం రాష్ట్ర బాల సంస్థ కార్యక్రమం మొబైల్ హెల్త్ టీం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోతు బద్దు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన హెల్త్ మిషన్ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్టు తెలిపారు . ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ రామకృష్ణ, పిఓ డాక్టర్ వంశీకృష్ణ గైనకాలజిస్ట్ సుప్రియ ఆప్తమాలిస్ట్ డాక్టర్ స్వప్న ,డెంటల్ సర్జన్ డాక్టర్ గాంధీ ,పీడియాట్రిషన్ డాక్టర్ వెంకటేశ్వర్లు పీహెచ్సీ డాక్టర్ రుచిరా రెడ్డి ,డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ కవిత ,పిఎమ్ఓ గాయత్రి ,స్పెషల్ ఆఫీసర్ అనిత, ఏఎన్ఎం పులమ్మ ఆశ వర్కర్ బుజ్జి ,ఫార్మసిస్ట్ సంగీత, పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కుంజా సూర్య



ములుగు, మార్చి 06(ప్రజాదర్బార్):కత్తెర శాల కుమారస్వామి సుమతి ల కుమారుని వివాహం హన్మకొండలోని పంక్షన్ హాల్లో జరుగగా యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ములుగు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు,యూత్ నాయకులు తిరుపతి ,అన్వేష్,ప్రశాంత్,ప్రవీణ్,సతీష్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులపై కొరడా....4 రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు 21 రైస్ మిల్లులపై పంచ నామాలు,సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు.. మిగిలిన 3 రైస్ మిల్లులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు కు చర్యలు.... రెవెన్యూ అధికారులు


**కామారెడ్డి జిల్లాప్రజా దర్బార్ ప్రతినిధి మార్చ్ 6** కామారెడ్డి జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2021- 22, 2022-23 రబి మార్కెటింగ్ సీజన్ 2023-24 కాలంలో ప్రభుత్వానికి అందజేయవలసిన కష్టం మిల్లింగ్ రైస్ సరఫరా లో మొత్తం 56 రైస్ మిల్లులు బకాయిలు అయినట్లు గుర్తించబడింది పరిమాణం 39, 362 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ నిబంధన ప్రకారం బకాయిల పరిమాణం పై 25% జరిమానా విధించబడుతుంది. అందువల్ల రైస్ మిల్లు జరిమానా తో కలిపి మొత్తం వసూలు చేయవలసిన పరిమాణం 49, 203 మెట్రిక్ టన్నులు, ఈ మొత్తం మెట్రిక్ టన్నులలో ఇప్పటివరకు 28 రైస్ బిల్లుల నుండి 14,120 మెట్రిక్ టన్నులు వసూలు చేయబడింది. మిగిలిన 35, 082 మెట్రిక్ టన్నుల సుమారు ఒక 126 కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ ఇంకా సంబంధిత రైస్ మిల్లుల నుండి వసూలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే నాలుగు రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడ్డాయి 21 రైస్ మిల్లులపై పంచ నామాలు నిర్వహించబడినవి సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసుల్లో నమోదు చేయుటకు దరఖాస్తులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన మూడు రైస్ పుల్లలపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించిన చివరి తేదీ 16- 02 - 2026 తో ముగిసిన అనంతరం అదనంగా 21 రైస్ మిల్లులు 24,623 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ సరఫరా లో బకాయిలు ఉన్నట్లు గుర్తించబడింది సుమారు దీని అంచనా విలువ 94. 89 కోట్ల రూపాయలు కాగా ఈ కేసుల్లో పంచ నామాలు నిర్వహించబడినవి సంబంధిత మిల్లర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయబడినవని తెలంగాణ సివిల్ సప్లై కమిషనర్ హైదరాబాద్ జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఇకపై బకాయిలు రికవరీ చేయుటకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం సమాంతరంగా చర్యలు ప్రారంభమయ్యాయి. సీఎంఆర్ లావాదేవీలలో ఏవైనా అక్రమాలు లేదా తేడాలు గమనిస్తే వాటిని అత్యంత తీవ్రంగా పరిగణించి సంబంధిత రైస్ మిల్లర్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని



అధికారులు తెలిపారు కాబట్టి సంబంధిత రైస్ మిల్లర్లు పెండింగ్లో ఉన్న సీఎంఆర్ బకాయిలను తక్షణమే చెల్లించాలని లేనియెడల చట్టపరమైన రెవెన్యూ రికవరీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు.

# పాముల రాముల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

**పెంచికల్‌పేట్, మార్చి 6(ప్రజాదర్బార్ ):** పెంచికల్‌పేట్ గ్రామానికి చెందిన పాముల రాముల తండ్రి పాముల మల్లయ్య గత వారం అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతునికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన కోనప్ప, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చౌదరి తిరుపతి, మాజీ కో–అప్షన్ సభ్యులు సాజీత్, సోషల్ మీడియా అధ్యక్షులు కొండయ్య, వెంకటి, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.



# అడవి పందిని వేటాడిన ముగ్గురు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

**పెంచికల్పేట, మార్చి 6(ప్రజాదర్బార్ ):** పెంచికల్ పేట్ రేంజ్ పరిధిలో అడవి జంతువులను వేటాడిన ముగ్గురు వ్యక్తులను అడవి శాఖ సిబ్బంది పట్టుకున్నారు. ఎల్లూరు మండలం చెందిన అప్పాజీ శ్రీనివాస్ ఇంట్లో ఈ నెల 5న డ్రోన్ ఆపరేటర్ ఆస్మా సిబ్బందితో కలిసి సోదాలు జరిపిన సందర్భంలో అడవి పండి మాంసం లభించింది. సమాచారం మేరకు సోదాలు చేసిన ఎఫ్ఆర్ఓ అనిల్ తెలిపిన వివరాల ప్రకారం ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం ముగ్గురిపై కేసు నమోదు చేశామని, సిర్పూర్ కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించారని తెలిపారు. అడవి జంతువుల రక్షణకు ఈ చర్యలు భాగంగా వేటాదారులపై తీవ్ర చర్యలు



తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో బీట్ అధికారులు సతీష్, మనోహర్,లచ్చన్న, సంగదీప్, మహేష్, దినేష్, డ్రైవర్ వాజిద్, అనిమల్ ట్రాకర్ రాజ పాల్గొన్నారు.


# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి...

**అధికారులంతా ప్రజలతో మమేకం కావాలి..**
**ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలి..**
**99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలి..**
**రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ కర్మాగారాలు గనులు మరియు భూగర్భ మంత్రి వర్యులు జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...**




**మెదక్ ప్రతినిధి..... మార్చి 6:( ప్రజా దర్బార్ )**మెదక్ జిల్లా అభివృద్ధి కి సమిష్టి గా కృషి చేయాలి.అధికారులంతా ప్రజలతో మమేకం కావాలని జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు.99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక పై ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఉమ్మడి మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉండేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి పనిచేసి నప్పుడే సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉందని సీఎం భావించి ఈ కార్యక్రమంను తీసుకొచ్చారు దీన్ని అమలు చేసే భాధ్యత అధికారులదే అన్నారు. వేసవికాలంలో త్రాగునీరు సమస్యరాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమైన ప్రాంతాలలో బోర్ల రిపేర్లు, ప్రత్యామ్నాయ తాగునీరు సరఫరాకు ప్రతిపదనలు పంపాలన్నారు. అసెంబ్లీలో చర్చించి త్రాగునీరు సమస్య రాకుండా కావలసిన తాత్కాలిక పనుల కోసం అనుమతులు తీసుకుంటాను అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా 10 థీమ్స్ లలో రూపొందించిన కార్యక్రమాలను ఆయా శాఖల ద్వారా పకడ్బందీగా నిర్వహించాలని వాటితో పాటు 99 రోజుల ప్రణాళికను అన్ని శాఖలచే నిర్వహించాలని సూచించారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫెడ్ వారు నిర్మించినఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ ప్రారంభించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానన్నారు.రెసిడెంటిల్ స్కూల్లలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకునేలా వారిని మానిటర్ చెయ్యాలన్నారు. గుమ్మడిదలలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సోలార్ విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించే సూర్య ఘర్ యోజన పథకం పై రివ్యూ చెయ్యాలన్నారు. ఏటిసిలు త్వరగా నిర్మాణం అయ్యేలా టిజీఐఐసి చర్యలు తీసుకోవలని సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 6 గ్యారంటీలు ప్రజలకు పూర్తిగా అందేలా చూడాలని, నిర్మాణంలో ఉన్నఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించాలని అన్నారు. మన దేశ అవసరాలకు మించి వరి పంట దేశంలో పండుతుందని రైతులు లబ్ధి పొందేలా 30% పంట మార్పిడి చేయించాలన్నారు. అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. విద్యా, వైద్యం చాలా ముఖ్యమని పేద ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్య సేవలాందించాలన్నారు. రేషన్ కార్డ్స్, డిజిటల్ హెల్త్ కార్డ్స్ అర్హత ఉన్న పేదలందరికీ అందేలా చూడాలన్నారు.లిమెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ........ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.దుబ్బాకలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలని, కొత్త మండలాల ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షా 25 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు.రవాణా శాఖ డ్రైవింగ్ లైషన్స్ ఇచ్చేటప్పుడు రోడ్డు భద్రత నియమాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.వివిధ నిర్మాణాలు, రహదారులు, పరిశ్రమలలో కాలుష్యాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నుండి డీజిల్ ను తీసేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు సిద్దిపేట పట్టణంలో అర ఎకరం స్థలం కేటాయించాలని, నార్మట్టలో నిర్మించిన ఆయిల్ ఫెడ్ సూచించారు.లిఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ....ఈ కార్యక్రమంపై గ్రామ స్థాయిలో ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,మహిళలకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలని,వైద్య పోస్టులు భర్తీ చేయాలని,డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయాలన్నారు. లిఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ.....మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ లు ఏర్పాటుచేయాలి. వాహనాలు అధికంగా నడిచే ప్రాంతాల్లో అండర్ పాస్ నిర్మించాలని, అపోజిట్ లో వాహనాలు వెళ్లకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకువాలని, ఆయిల్ ఫామ్అధికంగా సాగు చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఒపీ ఫీజులు వసూలు చేయకుండా చూడాలన్నారు.లి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్నారు. పాల ఉత్పత్తులు పెంచాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు డ్యాప్యుటేషన్లుఇవ్వోదన్నారు.శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.....జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనులు ప్రారంభించాలన్నారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.టి జి ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. బసవేశ్వర ప్రాజెక్ట్ పనులు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలన్నారు . భూములు కోల్పోయిన వారిని ఆదుకోవాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఆయిల్ ఫామ్ పంటలను అభివృద్ధి చేయాలన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 2 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ.. అధికారులతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిశీలించేందుకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్దంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ.. “99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేస్తామన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: బీర్కూర్ పోలీస్ ఆధ్వర్యంలో ‘ఆరైవ్-ఆలైవ్- 2026’ ఉచిత కంటి వైద్య శిబిరం






**బీర్కూర్ కామారెడ్డి ప్రజాదర్బార్ మార్చి 6**రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా, తెలంగాణ రాష్ట్ర డీజీపీ గారి ఆదేశాల ప్రకారం కామారెడ్డి జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘ఆరైవ్--ఆలైవ్’ (ూతీతీఱజవాూశ్రీఱజవ - 2026 ) రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా, ఈరోజు బీర్కూర్ పోలీస్ స్టేషన్ నందు వాహనదారులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బీర్కూర్ ఎస్సై గారి ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ రాకాసి పేట - బోధన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 70 మంది ఆటో మరియు లారీ డ్రైవర్లు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. నిపుణులైన వైద్య బృందం డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సలహాలు మరియు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా బీర్కూర్ ఎస్సై గారు మాట్లాడుతూ:ప్రతి వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే సంకల్పంతోనే జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం సహజమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాలను నడిపే డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రయాణికులను సురక్షితంగా చేర్చే బాధ్యత వారిపైనే ఉందని గుర్తు చేశారు. కంటి చూపు సమస్యలతో వాహనం నడపడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని, అందువల్ల డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అధిక వేగం, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ వినియోగం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ శిబిరం నిర్వహణకు సహకరించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు మరియు వైద్య బృందానికి పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ పోలీస్ సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, పలువురు వాహనదారులు మరియు వైద్యులు పాల్గొన్నారు

## కాలనీలల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయడంలో శానిటేషన్ అధికారుల నిర్లక్ష్యం

**- దోమల నివారణకు ప్రభుత్వ ఇస్తున్న ప్రత్యేక నిధులు ఎక్కడ - ప్రతివారం రావాల్సిన ఫాగింగ్ వాహనాలు నెలలుగా కనిపించకపోవడంతో ప్రజల విమర్శలు వెల్లువ**





**తుర్కయంజాల్, మార్చి 6 (ప్రజా దర్బార్)**ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్ డివిజన్, కమ్మగూడ, రాగన్నగూడ, మన్నెగూడ ప్రాంతాల కాలనీలలో దోమల సమస్య తీవ్రంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడితే చాలు విపరీతంగా దోమలు విరుచుకుపడడంతో పిల్లలు, పెద్దలు, వృద్ధులు ఆరుబయట కూర్చోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ప్రతి కాలనీలో దోమల సమస్య అధికంగా ఉన్నప్పటికీ ఫాగింగ్ చేయాలని పలుమార్లు అధికారులకు తెలియజేసినా శానిటేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గత వారం కురిసిన వర్షాల కారణంగా దోమల సంఖ్య మరింత పెరిగినా అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. కాలనీలల్లో దోమల సమస్యల పై ఫాగింగ్ చేయుట అధికారులు మరిచార బాధ్యత వహించాల్సిన అధికారులు గత మూడు నెలలుగా ఫాగింగ్ నిర్వహణలో నిర్లక్ష్యం చూపుతున్నారని, నిమ్మకూ నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు.ప్రతి సంవత్సరం దోమల నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నప్పటికీ అవి ఎక్కడ వినియోగ మవుతున్నాయో తెలియడం లేదని ప్రశ్నిస్తు న్నారు.అధికారులకు మౌనం ఎందుకు కాలనీల్లో దోమల విపరీత పెరుగుదలతో డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే లార్వా నివారణ చర్యలు చేపట్టి ఫాగింగ్ నిర్వహించి, అధికారులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, తెలియజేయాలన్నారు.

## 25 శాతం పెనాల్టీ 12 శాతం వడ్డీని ఎత్తివేయాలి

**- కేసులు పెడుతారనే భయంతో తనుకు స్వప్న ఆత్మహత్య**
**- తనుకు స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**
**- రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్**



**ములుగు, మార్చి 06(ప్రజాదర్బార్):**డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీతోపాటు 12 శాతం వడ్డీని ప్రభుత్వం ఎత్తివేయాలని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. డిఫాల్ట్ లిస్టులో ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు కేసులు పెడతారని భయంతో కరీంనగర్ జిల్లా కేశవపట్నం బాలాజీ ఇండస్ట్రీస్ యజమాని తనుకు సురేష్ భార్య తనుకు స్వప్న శుక్రవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాదం ప్రవీణ్ వెంటనే కరీంనగర్ చేరుకొని స్వప్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వప్న ఆత్మహత్యకు గల గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ... డిఫాల్ట్ లిస్టు లో తమ రైస్ మిల్లు ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు, ప్రభుత్వం తమపై కేసులు పెడతారని భయంతో స్వప్న ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం బాధాకరమని అన్నారు.స్వప్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన సందర్భంగా భగవంతుని వేడుకున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం మార్చినట్టుగానే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న రైస్ మిల్లర్ వ్యవస్థపై ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీతోపాటు 12 శాతం వడ్డీని ఎత్తివేయాలని ఆయన కోరారు. ఉరిశిక్ష పడిన ఖైదీకి సైతం క్షమాభిక్షపెడుతున్న ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామని, ఎన్నో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన నక్సలైట్లకు పునరావాసం పేరుతో కోట్లాది రూపాయలు ఇస్తున్నటువంటి ప్రభుత్వం రైతులకు ప్రభుత్వానికి వారదిగా ఉండే మిల్లర్లపై ఇంత కఠిన వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. ఇప్పటికైనా డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్ కార్యదర్శి సత్యనారాయణ ములుగు జిల్లా రైస్ మిల్లర్లు రామిని శ్రవణ్ కుమార్ శ్రీరాములు పాల్గొన్నారు.

## రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవం..**




**ప్రజా దర్బార్ బిజినేపల్లి మార్చ్ 6**రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ గారి ఆధ్వర్యంలో తేదీ 06-03-2026 నాడు పాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి ఏ శ్రీదేవి సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ గారు హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటాం అన్నారు. 1975 లో ఐక్యరాజ్యసమితి మార్చి 8 న అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా గుర్తించింది. మహిళల్లో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు మహిళ దినోత్సవం ఒక గొప్ప వేదిక అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళల సాధికారత, హక్కుల పెంపుకు ఈ దినోత్సవం తోడ్పడుతుంది అన్నారు. మహిళ దినోత్సవం రోజు పురుషులు, మహిళలు కలిసి లింగ సమానత్వం కోసం పని చేయాలి. మహిళలకు సమాన అవకాశాలు,హక్కులు కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు.

విద్యార్థి దశ అనేది కీలక దశ కాబట్టి కష్ట పడి చదివి జీవితం లో ఉన్నతంగా స్థిరపడాలి అని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని దానికి అనుగుణంగా చదవాలి అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, శ్రీ రాములు ప్రిన్సిపల్ డిగ్రీ కళాశాల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com